POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 4

వార్షిక చందా 300/-రూ॥

బదర్ వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

26 జనవరి2017, 27 రబీ ఉస్సాని 1438 హి.ఖ, 26 సులహ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

**ఇస్లాంను స్వీకరించడం వలన నాలో కాంతి చెలిమలు ప్రవహిస్తున్నాయి. ప్రపంచములో కేవలం ఇస్లాం ధర్మమే సత్యమైతనదని నాకు చూపించడం, వివరించడం, అవగాణ కల్పించడం జరిగినది.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఇస్లాంను స్వీకరించడం వలన నాలో కాంతి చెలిమలు ప్రవహిస్తున్నట్లు నేను భావిస్తున్నను, అంతేగాకా కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించడం వలనే దైవా సువార్త వాణులు, దైవ సన్నిధిలో ఉన్నత స్థానముతో పాటు నా దుఆలు కూడ స్వీకరించబడ్డాయి. ఈ అదృష్టము ఒక స్వచ్ఛమైన ప్రవక్తను అనుసంరించడం వలనే లభిస్తుంది, తప్ప మరొకరి అనుసరణతో ఇవి లభించవు. ఒకవేళ హిందువులు, క్రైస్తవులు వారు దేవుడుగా భావించే ప్రతిమల ముందు నిలబడి వారి చివరి క్షణం వరకు ఈ స్థాయి కొరకు ప్రాదేయపడిన కూడ వారికి ఇంతటి ఉన్నతమైన స్థానం లభించదు. అంతేగాకా ఇతరులు కేవలం నామ మాత్రముగా విశ్వసించే సువర్తవాణుల ద్వార కూడ ప్రంచములో కేవలం ఇస్లాం ధర్మమే సత్యమైనదని నాకు అవగాహణ కల్పించడంతో పాటు, నాకు చూపించడం, వినిపించడం కూడ జరిగినది. ఈ అద్భుములన్నియు కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించడం వలనే నాకు అనుగ్రహించ బడినవని కూడ నాపై బహిర్గతము చేయడమైనది. నాకు లభించిన అదృష్టంలకు సాటి ప్రపంచములో మరే ధార్మికులకు లభించలేదని కూడ తెలుపడమైనది. ఎందుకనగా అవి అసత్యమైనవి. ఒకవేళ ఎవరైన సత్యఅన్వేషకుడు ఉన్నచో వారు హిందువులైనా, క్రైస్తవులైనా, ఆర్యులైనా, యూదులైనా, బ్రాహ్మోనులైనా లేక మరేవరైనా సరే, వారికి ఇదే సువర్ణ అవకాశం. వారు నాతో పోటి పడుటకు సిద్ధమైనచో, ఒకవేళ వారు దైవ రహోస్యములను, బహిర్గతము చేయు విషయంలో, దుఆల స్వీకరింపు విషయంలో నాతో పోటి పడినచో, నేను దేవుని ప్రమాణ పూర్తిగా తెలుపునది ఏమనగా అతనికి నా ఆస్థినంతయు, నేడు సుమారు 1000 రూపాయల విలువకన్న అధికమైనది నేను వారికి ఇచ్చివేయుదును. ఏ విధముగా అతడు సంతృప్తి చెందునో ఆదే విధముగా అతనిని సంతృప్తి పరిచెదను.

( ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 276)

## 122వ జల్సా సాలానా ఖాదియాన్ 2016 సంక్షిప్త నివేదిక

**అహ్మదియ్యా జమాఅత్ కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో సాఫల్యమైన, శుభములు కల్గిన 122వ వార్షిక బహిరంగ సభ నిర్వాహాణ.**

అహ్మదియ్య ముస్లిం టెలివిజనల ద్వారా జల్సాలో పాల్గొన్న వారందరిని ఉద్దేశిస్తూ జల్సా ముగింపు కార్యక్రమములో ఐదవ ఖలీఫా గారి విశ్వాస భరితమైన ప్రసంగం. 42 రెండు దేశాల నుండి జల్సాలో పాల్గొన్న అహ్మదీయుల మొత్తం సంఖ్య14,242 మంది.

ఖలీఫా గారి జల్సా ముగింపు కార్యక్రమము సంధర్భముగా లండన్‌లో పాల్గొన్న అహ్మదీయుల సంఖ్య 5,230.

తహాజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాన్ బోధనలు, దైవ స్మరణంతో మారుమ్రోగిన పరిసర ప్రాంతాలు. సర్వ ధర్మ సమ్మేళన నిర్వాహణ. అతిథుల పరిచయ ప్రసంగాలు. జాతీయ్య, అంతర్జాతీయ్య భాషలలో సభ కార్యక్రమాల అనువాదములు. 26 వివాహో వేడుకల ప్రకటణ. జమాత్ అహ్మదియ్య ఇండోనేషియా నుండి ప్రత్యేక చార్టర్డ్ విమానంలో 183 మంది అహ్మదీయులు ఆగమనం.

కార్యకర్తల సమీక్ష సమావేశము:

అల్‌హాంద్ లిల్లాహ్ ఖాదియాన్ వార్షిక జల్సా 2016 యొక్క కార్యకర్తల సమీక్ష సమావేశం తేది డిసంబర్ 22న జరిగినది. హుజూర్ అన్వర్ ప్రతినిధిగా గౌ॥ మౌలానా ఇనాం గోరి నాజిరే ఆలా ఖాదియాన్ గారు, ఉదయం 10 గంటలకు అహ్మదియ్య మైదానములో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమమునకు హాజరై కార్యకర్తలతో కరచాలనం చేసిరి. జల్సా సేవలకులు అందరు నిర్ణయిత సమయాని కన్న ముందే వారి వారి శాఖల ప్రకారముగా వరుస క్రమంలో నిలుచున్నారు. మహిళలకు కూడ పరదా ఏర్పాటుతో ఈ కార్యక్రమములో పాల్గొనే అవకాశంను కల్పించారు.

వేదికపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రతినిధి అయిన గౌ॥ మౌల్వీ ముహమ్మద్ ఇనాం గోరి గారితో పాటు, గౌ॥ షోఅయిబ్ గారు (జల్సా నిర్వహాణ అధికారులు), గౌ॥ రఫీక్ అహ్మద్ భేగ్ గారు, (సేవా కార్యక్రమాల అధికారులు), గౌ॥ హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ గారు, గౌ॥ నజీం ఖాన్ గారు, గౌ॥ నాసిర్ అహ్మద్ తారిఖ్ గారు, గౌ॥ మౌలానా వకిల్ నియాజ్ గారు, గౌ॥ హాఫిజ్ మజ్‌హర్ అహ్మద్ గారు, గౌ॥ మజ్‌హర్ వసీం గారు, గౌ॥ యం, అబూబకర్ గారు, గౌ॥ హబీబుర్రహ్మాన్ గారు, గౌ॥ ఫరీద్ అహ్మద్ ఇంజనీయర్ గారు ఉపస్తితులైరి.

పవిత్ర ఖురాన్ పారయణమును గౌ॥ ముర్షిద్ అహ్మద్ డార్ ముభల్లిఘ్ గారు చేసిరి. వారు బక్రాహ్ అధ్యాయపు చివరి విభాగపు సూక్తులను పఠించి,

(11వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మన యజమాని, విధేయతార్హులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రబీవుల్ అవ్వల్ నెలలో జన్మించినారు. కాని విచారమేమనగా మానవజాతి ఉపకారి, ప్రపంచ దయాసాగరునిగా జన్మించిన సంతోషంలో ఈ రోజును జరుపుకుంటారు. కాని పరస్పరం ముస్లింలు **ఖులూబిహిం షత్తా** (అషర్: 15) అనగా వారి "హృదయాలు పగిలిపోయి యున్నవి " ప్రకారం యున్నారు. ముస్లిముల పరస్పర సంబంధముల ప్రత్యేకత అల్లాహ్ తాలా **రుహమాఉ బైనహుం** (అల్ ఫతహ్: 30) అనగా పరస్పరం అపార దయామయులు అని తెలిపెను. ఈ కరుణ విషయము అటుంచినచో వీరిలో అధికులు ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారినారు. ప్రతి రోజు వార్తలు వస్తున్నాయి. ముస్లిముల చేతిలో వందలాది ముస్లిములు హతమగుచున్నారు. ఈ విషయము అల్లాహ్ తాలా అతని ప్రవక్తకు అత్యంత అయిష్టమైనది. ముస్లిమును ముస్లిమే హత్య చేయుచున్నారు. అల్లాహ్ ,అతని ప్రవక్త పేరున హత్య చేయుచున్నారు.

ఈ స్థితిలో ఇస్లాం సానుభూతి గల వారు నిరాశ చెందకూడదు. ఇటువంటి సమయంలో మసీహ్ మౌవూద్, మహ్ది మవూద్ అవతరింతురు. వారు తమ యజమాని, విధేయతార్హుని సంపూర్ణ బానిసగా ముస్లిములకు కూడ, ముస్లిమేతరులకు కూడ ఇస్లాం నిజమైన బోధనను తెలుపును. ఇస్లాం అందమైన, ప్రకాశవంతమైన బోధనను ప్రపంచానికి తెలియజేయును. అనంతరం ఒకే సమాజముగా మార్చును.

హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని, వారిపై శాసనము సంపూర్ణమైనదని పూర్తి విశ్వాసము లేనిదే ఏ ముస్లిం కూడ ముస్లిం అనబడలేడని ప్రతి ముస్లిం విశ్వాసము. కాని అహ్మదీయులు ఖత్మేనబువ్వత్‌ను విశ్వసించరని ఈ మోసకారులైన మౌల్వీలు అమయక ప్రజలను రెచ్చగొట్టుతారు. ఇందుకు ఇన్నాలిల్లాహ్ చదివి లానతుల్లాహి అలల్ కాజిబీన్ అనడం తప్ప మరేమి చెయ్యలేము. అహ్మదీ అయిన తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మని వ్యక్తి దుష్టుడు, పాపిష్టుడు, ఇస్లాం పరిధిని దాటిన వ్యక్తి అగును. ఇటువంటి వ్యక్తితో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌నకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఖత్మే నబువ్వత్‌నకు స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన భావమునే అహ్మదీయులు అర్థముగా తెలుపుదురు. దీనిని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ తెలిపెను. ఇక హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వం, వారు తెచ్చిన శాసనము దాటి ఎటువంటి ప్రవక్త రాలేడు.

సర్వోన్నత విశ్వాసి, అత్యుత్తమ జ్ఞాని, ప్రవక్తల నాయకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా మనకు ప్రసాదించెను. సంపూర్ణ. మహాగొప్ప పుస్తకమును వారిపై అవతరింప జేసెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్. వారిపై ప్రవక్తుత్వం అంతమైనదనగా ఎవరో గొంతు పిసికి అంతము చేసినట్లని దాని అర్థం కాదు. ఇలాంటి ముగింపు గర్వించదగినది కాదు. ఆ మహా ప్రవక్త పైన నబువ్వత్ ముగిసినదనగా వారి (స) పైన సహజ సిద్ధమైన విశిష్టతలన్నియు అంతమైనవని అర్థం. అనగా ఆదమ్ (అ) నుండి మరియమ్మ కుమారుడైన ఏసు వరకు వివిధ ప్రవక్తలకు ఒకరికి ఒకటి, మరొకరికి మరొకటిగా నొసంగబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సమకూర్చబడినవి. కావున ఈ సహజ సిద్ధమైన విశిష్టతల వలన వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. ఇలాగే విభిన్న పుస్తకాలలో అవతరించిన సకల బోధనలు , ఆదేశములు , విజ్ఞానము లన్నియు పవిత్ర ఖురాన్‌పై అంతమైనవి.

వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహత్యముల సజీవ సంకేతము. తాను అనుసరించే ప్రవక్త యొక్క దివ్యశక్తిని తనలో పొందుపర్చుకొని, ఇతరులకు ఛాలెంజ్ చేస్తూ ఆ అధరనీయ ప్రవక్త అద్భుతములను ప్రదర్శించు ఘనత నేడు మరే ప్రవక్తకు లభించలేదు. ఆ ఘనత కేవలం ఇస్లాంను స్థాపించిన మహా ప్రవక్తకే గలదు. కావున చిరకాలం కీర్తింపబడు సజీవ ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమేనని ఈ ఒక్క విషయము ద్వారనే తెలుస్తుంది. వారి పావనమైన ఆత్మ, దివ్య శక్తి వలన ప్రతి యుగంలో ఒక దైవ సంపన్నుడు అవతరించి దైవత్వపు నిదర్శనము నిచ్చును."

**సయ్యిద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 16 డిసెంబర్ 2016 ( 16 ఫతహ్ 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

మనమిప్పుడు ఇస్లామీ నెల రబీవుల్ అవ్వల్‌లో ఉన్నాము. 12వ తేదీన ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించినందున ఇస్లామీ ప్రపంచము ప్రత్యేకముగా పాకిస్తాన్, భారత్‌లో ఈ నెలకు ప్రత్యేక ప్రాముఖ్యత గలదు. ఒక పరిశోధన ఇలా సూచించును. ఒక ఈజిప్టు విద్యావేత్త పరిశోధన ప్రకారం 9 రబీవుల్ అవ్వల్ అగునని హజ్రత్ సాహేబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు సీరతు ఖాతమున్నబియ్యీన్ లో వ్రాసిరి.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 93)

ఏది ఏమైనప్పటికి, మన యజమాని, విధేయతార్హులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రబీవుల్ అవ్వల్ నెలలో జన్మించినారు. కాని విచారమేమనగా మానవజాతి ఉపకారి, ప్రపంచ దయాసాగరునిగా జన్మించిన సంతోషంలో ఈ రోజును జరుపుకుంటారు. కాని పరస్పరం ముస్లింలు **ఖులూబిహిం షత్తా** (అషర్: 15) అనగా వారి "హృదయాలు పగిలిపోయి యున్నవి " ప్రకారం యున్నారు. ముస్లిముల పరస్పర సంబంధముల ప్రత్యేకత అల్లాహ్ తాలా **రుహమాఉ బైనహుం** (అల్ ఫతహ్: 30) అనగా పరస్పరం అపార దయామయులు అని తెలిపెను. ఈ కరుణ విషయము అటుంచినచో వీరిలో అధికులు ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారినారు. ప్రతి రోజు వార్తలు వస్తున్నాయి. ముస్లిముల చేతిలో వందలాది ముస్లిములు హతమగుచున్నారు. ఈ విషయము అల్లాహ్ తాలా అతని ప్రవక్తకు అత్యంత అయిష్టమైనది. ముస్లిమును ముస్లిమే హత్య చేయుచున్నారు. అల్లాహ్ ,అతని ప్రవక్త పేరున హత్య చేయుచున్నారు. సకల లోకాల సంరక్షకుడైన , దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన అల్లాహ్, ప్రపంచ దయాసాగరుడైన ప్రవక్త పేరున ఈ క్రూర, హింసాత్మక ఉదాహరణలు నెలకొల్పుచు నిస్సహాయులు, స్త్రీలు, పిల్లలు, అమాయకులను నిరాశ్రయులుగా చేయుచున్నారు. నగ్నము, ఆకలికి గురి చేయుచున్నారు. అల్లాహ్ తాలా, అతని ప్రవక్త పేరున ఎంతో ధైర్యముగా, నిస్సిగ్గుగా ఇదంతా చేయుచున్నారు. ఒక ముస్లిమును ఉద్దేశపూర్వకముగా హతమార్చడం మిమ్ములను నరకానికి తీసుకెళ్ళునని అల్లాహ్ తాలా తెలిపెను. ఒక అమాయకున్ని హత్య చేసి మీరు నరకము నుండి తప్పించుకోలేరు. కాని ఈ మత గుత్తేదార్లు, స్వార్థపరులైన నాయకులు సామాన్య, అల్ప విద్యావంతులైన ముస్లిములకు స్వర్గపు ఆశ చూపి ఇటువంటి కార్యములోకి

నెట్టుచున్నారు. వీరు ఇస్లాంను ఎంతగా అవనిందకు గురి చేయుచున్నారనగా నేడు ముస్లిమేతర ప్రపంచములో ఇస్లాం పేరున మొదటగా ముస్లిమేతరులకు వచ్చే ఆలోచన హింస, క్రూరత్వము. కాని ఒక విషయములో మాత్రం ఈ నామ మాత్రపు ముస్లింలందరు ఏకమవుతారు. లేదా పండితులు ఏకమై ఒకరు మరొకరికి సహకరించు మాటలు లేదా ఆదేశములిస్తారు. అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశించిన దానికి వ్యతిరేకమైన విషయమిది.

అల్లాహ్ తాలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు ఆదేశించిరి. ముస్లిముల హృదయములు పరస్పరం **ఖులూబిహిం షత్తా** స్థితి ఏర్పడినప్పుడు, ముస్లిం మరో ముస్లిం గొంతు కోసినప్పుడు, ముస్లిం ఉలమాల వద్ద మార్గదర్శనము యున్నదని మార్గదర్శనము కొరకు ప్రజలు పోయినప్పుడు ఆ ఉలమాలు కూడ అల్లాహ్ తాలా నుండి దూరము చేయునటువంటి పనులలో నిమగ్నమై యుందురు. సామాన్య ప్రజల కంటే హీనమైన స్థితిలో వారుందురు. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. **ఉలమాహుం షర్రు మిన్ తహతి అదీముస్సమాయి.** అనగా ఆకాశం క్రింద అతి నీచమైన ప్రాణులుగా ఉలమాలుందురు. ( అల్ జామియా షోఅబుల్ ఈమాన్ సంపుటి3, పుట 317-318, హదీస్ సంఖ్య 1763) ఎందుకనగా వారు కుట్రలు చేయుదురు. వారి నుండే కుట్రలు వెలువడును. ఈ విషయమునే మనము నేడు అధిక ఉలమాలలో గమనించుచున్నాము. అగ్నిని చల్లార్చే బదులు వీరు అగ్నిని రగిలించుచున్నారు. ఈ స్థితిని వివరించుచూ ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ స్థితిలో ఇస్లాం సానుభూతి గల వారు నిరాశ చెందకూడదు. ఇటువంటి సమయంలో మసీహ్ మౌవూద్, మహ్దీ మవూద్ అవతరింతురు. వారు తమ యజమాని, విధేయతార్హుని సంపూర్ణ బానిసగా ముస్లిములకు కూడ, ముస్లిమేతరులకు కూడ ఇస్లాం నిజమైన బోధనను తెలుపును. ఇస్లాం అందమైన, ప్రకాశవంతమైన బోధనను ప్రపంచానికి తెలియజేయును. అనంతరం ఒకే సమాజముగా మార్చును. కాని నేను చెప్పినట్లు ఈ ఉలమాలు ఈ విషయమునే నిరాకరించుచున్నారు. ప్రజలకు సామాన్య ముస్లిములకు కూడ తప్పుడు విషయములు చెప్పి పీడన స్థితిని ఏర్పర్చుటకు కృషి చేయుచున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారు. వారిలో పీడనము సృష్టించుటకు వారికి లేని విషయములను చెప్పుచున్నారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యాన్ అని, వారిపై శాసనము సంపూర్ణమైనదని పూర్తి విశ్వాసము లేనిదే ఏ ముస్లిం కూడ ముస్లిం అనబడలేడని ప్రతి ముస్లిం విశ్వాసము. కాని అహ్మదీయులు ఖత్మేనబువ్వత్‌ను విశ్వసించరని ఈ మోసకారులైన మౌల్వీలు అమాయక ప్రజలను రెచ్చగొట్టుతారు. ఇందుకు ఇన్నాలిల్లాహ్ చదివి లానతుల్లాహి అలల్ కాజిబీన్ అనడం తప్ప మరేమి చెయ్యలేము. అహ్మదీ అయిన తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్ అని నమ్మని వ్యక్తి దుష్టుడు, పాపిష్టుడు, ఇస్లాం పరిధిని దాటిన వ్యక్తి అగును. ఇటువంటి వ్యక్తితో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌నకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఖత్మే నబువ్వత్‌నకు స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన భావమునే అహ్మదీయులు అర్థముగా తెలుపుదురు. దీనిని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ తెలిపెను. ఇక హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వం, వారు తెచ్చిన శాసనము దాటి ఎటువంటి ప్రవక్త రాలేడు.

ఒక సందర్భమున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మరే ప్రవక్త అవతరించనిచో ఈ సమాజంలో అబూబకర్ అందరి కన్న గొప్ప వ్యక్తి అగును.

(కంజిలుల్ ఆమాల్ సంపుటి 11, పుట 251 కితాబ్ ఫజాయిల్ వ జిక్రూ)

కావున వారు ప్రవక్తృత్వ ద్వారమును మూసివేయలేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిధిని దాటి ఎవరు ప్రవక్తగా కాలేరు. మరే క్రొత్త శాసనము రాదు. మేము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాంను మసీహ్ మహ్దీ స్థాయిలో ప్రవక్తగా నమ్మినచో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ బానిసత్వంలోనే అని భావించుతూ నమ్ముతాము. గత విద్యావంతుల అభిప్రాయం కూడ ఇలాగే యుండెను.

కావున షా వలి ఉల్లా దిహల్వి గారు “ తఫ్హీమాతే ఇలాయి” లో ఈ విధముగా వ్రాసిరి. “ నాపై ప్రవక్తృత్వం అంతమొందించబడినది” అని తెల్పిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదమునకు అర్థం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తరువాత ప్రజల కొరకు అల్లాహ్ సుబుహానహు వతాలా ఒక నూతన శాషనముతో మరొకరిని పంపించడని అర్థం. అంతేగాని పూర్తిగా పంపించడని కాదు. శాసనము లేకుండా అవతరించెదరు.

(తఫీమాతే ఇలాహి షా వలియుల్లా (రహ) సంపుటి 2, పుట 85)

ఆదే విధముగా హజ్రత్ ఆయిషా (ర) కూడ ఈ విషయంలో ఇట్లు తెల్పిరి: “హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్ అని ప్రచారం చేయుము, కాని వారి (స) తరువాత ప్రవక్త అవతరించడని ప్రచారం చేయకుము.”

( దారుల్ మన్షూర్ సంపుటి 5, పుట 204 తఫ్సీర్ సూత అహజాబ్ )

మేము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్‌గా నమ్ముచు ప్రవక్త స్థాయి కల్పించినచో అది కూడ కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వం వలనే. కావున అప్పుడప్పుడు ఉలమాలు, ఖాదియానీయులు మిర్జాగులాం అహ్మద్‌ను ప్రవక్తగా ప్రచారం చేస్తున్నారని ప్రజలను రెచ్చగొడుతుంటారు. ఉలమాల ఈ మాటలు కుట్ర పూరితమైనవే తప్ప మరేమి ప్రయోజనం చేకూర్చేవి కావు.

పాకిస్తాన్ ప్రభుత్వము 90 సంవత్సరాల ( పాకిస్తాన్‌లో చట్టము రూపొందిన సమయానికి 90సంవత్సరాలు, కాని నేటికి 125 సంవత్సరాలు) ఖత్మేనబువ్వత్ సమస్యను పరిష్కరించినట్లు గొప్పగా చెప్పుకొంటుంది. ఈ విషయమును ఆధారము చేసుకొని పాకిస్తాన్ ప్రభుత్వపు అధికారులు, కొందరు ఉలమాలు ప్రజలను రెచ్చగొట్టే వాక్యలు చేస్తుంటారు. ఇది వారి దుస్థితి. ముస్లిం ప్రజలు ఉలమాల ప్రలోభాలకు ప్రభావితులు కాకుండా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ముస్లిం సమాజ మునంత ఒకే త్రాటిపై నడిపించుటకు నేటి కాలం ఒక సంస్కర్త కోసం ఎదురు చూస్తున్నదా? లేదా? అని పరిశీలించుకోవాలి. నిశ్చయముగా ఆ సమయం ఇదే. అందుకే అల్లాహ్ తాలా తన వాగ్దానమును పూర్తి చేసెను. ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి కూడ సంపూర్ణముగా పూర్తి అయినది. కాని ఆ ఉలమాలు ఈ సత్యాన్ని అంగీకరించలేదు. ఎందుకనగా వారి మిద్దెలు, వారి కడుపు తీపి రెండు వారి నుండి దూరమవుతాయనే భయం వారిని ఆవహించినది. అందుకే వీరు ముస్లింలను కూడ రెచ్చగొడు తుంటారు. నేను ముందుగా తెల్పినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం కూడ వీరికి ఈ విషయంలో పూర్తి స్వాతంత్రమును ఇచ్చినది. అందుకే అప్పుడప్పుడు అహ్మదీయులకు వ్యతిరేకముగా ఇలాంటి వాక్యలు చేస్తూ, వారిపై నిందలు వేస్తూ, సభలు, సమావేశాలు నిర్వహిస్తూ వారిని దూషించడం జరుగుతుంది. కాని ఈ అవలక్షణాలు, అమర్యాదలు ఆ మౌల్వీలకే శోభనిచ్చును. అహ్మదీయులకు ఇలాంటివి ఎన్నడు శోభనివ్వవు. వారు ఇలాంటి దుర్గుణాలతో పోటి పడలేరు.

12 రబీవుల్ అవ్వల్ పేరున ప్రవక్తృత్వ గౌరవమును, ఖత్మేనబువ్వత్ నామమున పాకిస్తాన్‌లో కొన్ని రోజుల క్రితం అనగా నాలుగు రోజుల క్రితం దోల్మియాల్‌లో దుష్టులు, మౌల్వీలు ఏకమై ఒక ర్యాలి తీసి మన మస్జిద్‌పై దాడి చేసినారు. మస్జిద్ లోపల అహ్మదీయులుండిరి. లోపల నుండి తలుపులు మూసివేసి వారిని అహ్మదీయులు అడ్డుకొనిరి. కాని పోలీసులు అక్కడికి వచ్చి, మేము మస్జిద్‌ను రక్షిస్తాము, తలుపులు తెరువాలని కోరినందున అహ్మదీయులు తలుపులు తెరిచిరి. అప్పుడు ఈ దుష్టులు మస్జిద్‌లోకి ప్రవేశించిరి, పోలీసులు ప్రక్కకు తప్పుకున్నారు. ఆ తరువాత ఈ దుష్టులు మస్జిద్‌లోని సామాగ్రిని బయటకు తీసి దహనం చేసిరి. ఇలా వారు తమ దృష్టిలో ఇస్లాంకు ఎనలేని సేవ చేసినామని భావించసాగిరి.

ఏది ఏమైనప్పటికి మనము చట్టమును ఉల్లఘించకూడదు. ఉల్లఘించము కూడ. ఇలాంటి సామాగ్రిని మనమెన్నడు లెక్కచేయలేదు. నష్టము కల్గినను సరే, పర్వాలేదు. కాని మన విశ్వాసమును హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సంపూర్ణముగా పెంచుకొని, దైవ ఏకత్వమును తమ హృదయములలో నాటుకొను విషయములో మేము మా ప్రాణాలను సైతం త్యాగం చేయగలము. కాని మా విశ్వాసమును వీడుకోలేము. మనము ఎల్లప్పుడు ఈ విశ్వాసమునే ప్రకటిస్తూ వచ్చాము. లాఇలాహా ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ప్రకటనను మేము వీడే ప్రసక్తే లేదు. ఇందు కోసం త్యాగములు సమర్పిస్తూ వచ్చాము.

వీరు ఆచారము మేరకు జన్మదినమును జరుపుకొంటారు. సాంప్రదాయముగా గుమి కూడుతారు. ఉపన్యాసములు చేస్తారు. పాకిస్తాన్‌లో వీరి ఉపన్యాసములలో అహ్మదీయులను దూషించడం తప్ప మరేమి యుండదు. అసత్య పదజాలంతో దూషించి తాత్కాలిక ఉత్సాహంను ప్రదర్శించెదరు. దీనితోనే వారు ఇస్లాంకు ఎనలేని సేవ చేసారని భావిస్తారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడే నిజమైన సేవ చేయు బాధ్యతను అహ్మదియ్యా జమాఅత్ స్వీకరించినది. దైవ ఏకత్వమును, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును స్థాపించుటకు వచ్చినానని, ఇస్లాం పునరుజ్జీవనము నా ద్వారా సంభవించునని వారు (అ) ప్రకటించిరి. అనంతరం ద్వితీయ ఖలీఫా గారి కాలంలో హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా ముస్లిమేతరులు పత్రికలలో, పుస్తకాలలో దూషణలు వ్రాసినప్పుడు, అతి అసభ్యకర భాషనుపయోగించి వ్రాయడం మొదలు పెట్టినప్పుడు రెండవ ఖలీఫా గారు పెద్ద ఎత్తున భారతదేశములో జీవిత చరిత్ర సభలను నిర్వహించిరి. విభేదాలను వీడి అందరు కలసికట్టుగా గుమికూడి హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరుపున

రక్షణాత్మక చర్యలు చేపట్టవలసిన సమయమని అహ్మదీయులకు, అహ్మదీయే తరులందరికి పిలుపునిచ్చిరి. ఈ సభలను భారీ స్థాయిలో వారు నిర్వహించిరి. సత్యస్వభావము గల ముస్లిమేతరులను కూడ ఇందుకు వారు ఆహ్వానించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సంపూర్ణ విశ్వాసము కల్గి యుండి, వారి గౌరవము, మర్యాదను రక్షించుట ముస్లింల విశ్వాసములోని భాగమేనని కూడ తెల్పిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లనిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచానికి ఎంతో ఉపకారం చేసిరి. వారు ప్రపంచ దయా సాగరులు, కనుక వారి జీవిత చరిత్రను సత్యస్వభావికులైన ముస్లిమేతరులు కూడ ప్రస్తావించ వలెనని కోరిరి. ఫలితముగా విద్యావంతులైన చాలా మంది హిందువులతో సహా ఇతర ధర్మాలకు చెందినవారు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను గూర్చి తమ వ్యాసములు చదివి వినిపించిరి. ఖాదియాన్‌లో క్రీ.శ. 1928సం॥లో మొదటిసారి సభ నిర్వహించినప్పడు ఇద్దరి హిందువు కవుల ప్రశంసనీయ పద్యములను అందులో చదువబడెను.

( తారీఖే అహ్మదియ్య సంపుటి 5, పుట 43)

అహ్మదియ్య జమాఅత్ రెండవ ఖలీఫా గారి పిలుపు మేరకు భారత దేశమంతట జీవిత చరిత్ర సభలు నిర్వహించబడ్డాయి. విశ్వాస, అభిప్రాయ బేధములున్నను చాలా మంది ఈ ప్రణాళికను, ప్రయత్నమును కొనియాడుతూ విజయవంతం చేసినారు. పత్రికలు ఈ సభల గురించి తమ అభిప్రాయమును వెల్లడిస్తూ కథనాలను కూడ ప్రచురించాయి.

గోరఖ్‌పూర్ నుండి ప్రచురితమయ్యే "మష్రిక్" అనే ఒక వార్త పత్రిక జూన్ 21, 1928లో ఈ విధముగా ఒక కథనాన్ని ప్రచురించినది: " భారతదేశ చరిత్రలో ఈ రోజు సువర్ణ అక్షరాలతో వ్రాయబడిన రోజు. ఎందుకనగా మన ప్రియతమ నాయకుడు, ఉభయ లోకాల మార్గ దర్శకుడు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కీర్తి, ప్రతిష్టను ముస్లిం సమాజంలో గల అన్ని వర్గాల వారందరు ఒక్కొక్క అంశాల వారిగా కొనియాడిరి. ప్రతి పట్టణమువారు ఇతర పట్టణముల కన్న ఈ విషయంలో ముందంజలో ఉండాలని ప్రయత్నించారు. ఈ శుభప్రదమైన వేడుకలకు భంగం కల్గించుటకు విద్వేషాలతో, విభేదాలతో కూడిన పోస్టర్లను ప్రచురించి, వ్యతిరేక వ్యాసములు వ్రాసి మా వార్త ప్రతికలకు పంపిన వారు నిజముగా మూర్ఖులు. ఇతరులను వ్యతిరేకించడమే వారి పని." మరల పత్రికల వారు ఇట్లనిరి: " మా అభిమతం గూర్చి తెలియని వారు నిజముగా మూర్ఖులు. లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మద్ రసూలుల్లాహ్‌ను విశ్వసించువారు మోక్షము పొందుదురు, అనునది మా అభిమతం. " మరల ఇట్లు వ్రాసిరి. " మొత్తానికి జూన్ 17, నాటి సభ విజవంతమైనందున మేము అహ్మదియ్య జమాఅత్ ఇమాం మిర్జా మహమూద్ అహ్మద్ గారికి కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఒకవేళ షియా, సున్ని, అహ్మదీయులు ఏకమై సంవత్సరములో రెండు మూడు సార్లు ఒక చోట సభను నిర్వహించినచో ఈ దేశములోని ఏ శక్తి కూడ ఇస్లాంతో పోటీపడదు."

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 5, పుట 36-37)

కలకత్తా నుండి వెలువడు సుల్తాన్ అనే మరొక బెంగాలీ వార్త పత్రిక, తన జూన్ 21 నాటి పత్రికలో ఈ విధముగా కథనాన్ని ప్రచురించినది. " అహ్మదియ్య జమాఅత్ జూన్ 17న హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను పరిచయం చేయుటకు భారతదేశములోని అనేక ప్రాంతాలలో సభలను నిర్వహించినది. అన్ని చోట్ల సభలు విజవంతమైనట్లు మాకు సమాచారము అందినది. ఈ అంశంలో అహ్మదీయులకు గతంలో ఎన్నడు లేని విధముగా గొప్ప విజయము చేకూరినది అనునది వాస్తవము. అహ్మదియ్య జమాఅత్ ప్రతి రోజు బలంను పుజంకుంటున్నట్లు ఈ సభలను చూసినచో అర్థమవుతుంది. ప్రజల హృదయాలను కూడ గెలుచుకుంటుంది. వారి శక్తిని మేము అంగీకరించడమే గాకుండా, వారి విజయానికి అభినందనలు కూడ తెలుపుచున్నాము."

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 5, పుట 37-38)

ఆనాడు ముస్లిమేతర పత్రికల వారు కూడ అహ్మదియ్య సేవలను గుర్తించి కథనాలుగా ప్రచురించడమే గాకా ఎంతగానో సహకరించినారు కూడ. ఎందుకనగా ఇది హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవముతో కూడిన అంశం. అహ్మదియ్య జమాఅత్‌కు ఒకరితో అభినందనలు చెప్పించుకోవలసిన అవసరం లేదు. అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా మహమూద్ అహ్మద్ గారు కేవలం ఇస్లాంను వ్యతిరేకించువారికి, హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల హేళన చేయు వారికి, ప్రవక్త (స) గారి స్థాయి, ప్రతిష్టలను తెలుపుటకు మరియు ఈ విషయంలో ముస్లింలందరు ఏకమవుదురని నిరూపించుటకు మాత్రమే ఈ సభలను నిర్వహించిరి. ఖాదియాన్‌లో నిర్వహించిన సభలలో కొందరు హిందువులు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రపై ఉపన్యసించిరి. ఆనాడు అల్ ఫజల్ ప్రత్యేకముగా ఒక ఖాతమున్నబియ్యీన్ సంచికను కూడ ప్రచురించినది.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 5, పుట 33)

ఆ తరువాత అహ్మదియ్య ముస్లిం జమాఅత్ క్రమం తప్పకుండా జీవిత చరిత్ర సభలను నిర్వహిస్తున్నది. వారు నిర్ణయించిన నాలుగైదు అంశాలలో 12 రబివుల్ అవ్వల్‌కు బదులుగా సంవత్సరమంతయు వివిధ సందర్భాలలో జీవిత చరిత్ర సభలను నిర్వహించాలనే అంశం కూడ గలదు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 5, పుట 31)

కావున నేడు ఆ ప్రణాళిక ప్రకారమే ఈ జీవిత సభలను నిర్వహించడం జరుగుతుంది. ఇది అహ్మదియ్య జమాఅత్ చరిత్ర. నేడు అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడిన రెండువందల పైగా దేశాలలో ఈ సభలు నిర్వహించ బడుచున్నాయి. ఖత్మే నబువ్వత్ స్థాయి నిజమైన భావము గుర్తించేవారు అహ్మదీయులే. ఇన్షా అల్లాహ్, సదా ఈ విధముగానే గుర్తింస్తుంటారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమును ప్రపంచమునకు తెలియ జేయుచున్నారు. ఎందుకునగా అల్లాహ్ వరకు చేరుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆశ్రయించాలని, వారే మోక్షపు మార్గమని, మరే మార్గము లేదని ఈ కాలపు ఇమామ్ మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెల్పిరి. ఒకచోట హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవమును కీర్తించుచూ వారు (అ) ఇట్లు తెల్పిరి: " ఓ హై, మై చీజ్ క్య హుం" అనగా సర్వ శ్రేష్టతలకు అర్హులు వారే, నేను ఎంతటి వాడను?.

(ఖాదియాన్ ఆర్యులు మరియు మేము, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 456)

వారు (అ) ఎన్నడు తమ గొప్పతనంను బహిర్గతం చేసుకోలేదు. ఎల్లప్పడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతను, వైభవమును, మహత్యమును, ఔదార్యమును మాత్రమే వెల్లడించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియాన్‌గా మనము విశ్వసించడం లేదనే ఆరోపణను ఖండిస్తూ వారు (అ) ఇట్లు తెల్పిరి:

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతము న్నబియాన్‌గా విశ్వసించడం లేదని నా పై, నా జమాఅత్‌పై నిందలు వేయుచున్నారు. ఇది ఎంతో ఘోరమైన ఆరోపణయని గుర్తుంచుకోవలెను. మేము ఎంతటి పటిష్ట విశ్వాసముతో, విజ్ఞానముతో, వివేకముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియాన్‌గా విశ్వసిస్తున్నామో, నమ్ముచున్నామో అందులో ఒక లక్షవ వంతు కూడ వారు నమ్మరు, విశ్వసించరు. వారి కింత అవగాహనయే లేదు. ఖాతముల్ అన్బియాలోని ఖతమే నబువ్వత్‌లో గల వాస్తవమును, రహస్యమును వారు అసలే అర్థము చేసుకోలేరు. వారు కేవలం తమ తాత ముత్తాతలతో ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మేనబువ్వత్ అనగా ఏమిటో కూడ తెలియదు. దానిని ఎందుకు విశ్వసించవలసి ఉంటుందో కూడ తెలియదు. కాని మేము సంపూర్ణ విశ్వాసముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా విశ్వసించుచున్నామని అల్లాహ్ కు తెలియును. అల్లాహ్ తాలా ఖత్మేనబువ్వత్ వాస్తవికతను ఎంతగా మాపై బహిర్గతం చేసాడనగా, దాని విజ్ఞాన పానీయం మాకు త్రాగించబడెను. మేమొక ప్రత్యేక అభిరుచిని పొందుచున్నాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప మరెవ్వరు దాని అభిరుచిని అంచనా వేయలేరు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 342, ప్రచురణ 1985)

కావున మమ్ములను ఖత్మే నబువ్వత్ వ్యతిరేకులుగా భావించువారు నిజముగా అంధులే. వారి హృదయములు ఖాళీగా యున్నవి. కేవలం నినాదాలు, కుట్రలు , కుతంత్రాలు, విధ్వంసము తప్ప మరేమియు వారి వద్ద లేదు. నేడు అహ్మదియ్య జమాఅత్ అందించుచున్న ఇస్లాం సందేశమును చూసినచో, హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కొరకు చేసిన దుఆలతో కేవలం మసీహ్ మౌవూద్ జమాఅత్ మాత్రమే భాగ్యము పొందుతున్నదనుటకు పై నిదర్శనము సరిపోదా?.

ఖత్మే నబువ్వత్ వాస్తవమును తెలుపుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: సర్వోన్నత విశ్వాసి, అత్యుత్తమ జ్ఞాని, ప్రవక్తల నాయకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా మనకు ప్రసాదించెను. సంపూర్ణ. మహాగొప్ప పుస్తకమును వారిపై అవతరింప జేసెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్. వారిపై ప్రవక్తుత్వం అంతమైనదనగా ఎవరో గొంతు పిసికి అంతము చేసినట్లని దాని అర్థం కాదు. ఇలాంటి ముగింపు గర్వించదగినది కాదు. ఆ మహా ప్రవక్త పైన నబువ్వత్ ముగిసినదనగా వారి (స) పైన సహజ సిద్ధమైన విశిష్టతలన్నియు అంతమైనవని అర్థం. అనగా ఆదమ్ (అ) నుండి మరియమ్మ కుమారుడైన ఏసు వరకు వివిధ ప్రవక్తలకు ఒకరికి ఒకటి, మరొకరికి మరొకటిగా నొసంగబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సమకూర్చబడినవి. కావున ఈ సహజ సిద్ధమైన విశిష్టతల వలన వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. ఇలాగే విభిన్న పుస్తకాలలో అవతరించిన సకల బోధనలు , ఆదేశములు , విజ్ఞానము లన్నియు పవిత్ర ఖురాన్‌పై అంతమైనవి. కావున పవిత్ర ఖుర్ఆన్ కూడ సర్వోన్నత గ్రంథముగా చెప్పకోవచ్చును."

( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 341-342, ఎడిషన్ 1985)

ఎల్లప్పుడు సజీవుడై యుండు, జీవన యోగ్యుడైన ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారేనని, వారి (స) గౌరవ, మర్యాదలను గూర్చి తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి:

"బని ఇస్రాయీల్‌లో మిగిలిన యూదులు లేదా హజ్రత్ ఏసు క్రీస్తును దేవుని తరువాత దేవునిగా పిలుచుకునే క్రైస్తవులలో ఎవరైన ఈ సంకేతముల విషయంలో నాతో పోటి పడుటకు సిద్ధముగా యున్నారా?. ఎవరు లేరని, ఒక్కరు కూడ లేరని నేను ఎలుగెత్తి చాటెదను. ఇది కేవలం మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అధికారపు అద్భుతమైన శక్తికి ఇది నిదర్శనమే కదా!. ఎందుకనగా ఆధరణీయుడైన ఒక ప్రవక్త అద్భుతాలు, అతనిని అనుసరించే వారి హస్తముల ద్వారా బహిర్గతమైనప్పడే అవి అసలైన అద్భుతాలుగా గుర్తించబడుతాయి. కావున నా ద్వార బహిర్గతమైన మహత్యములు, నా కాలంను గూర్చి చేయబడిన అత్యంత వైభవోపేతమైన భవిష్యవాణులన్నియు వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహత్యముల సజీవ సంకేతము. తాను అనుసరించే ప్రవక్త యొక్క దివ్యశక్తిని తనలో పొందుపర్చుకొని, ఇతరులకు ఛాలెంజ్ చేస్తూ ఆ అధరనీయ ప్రవక్త అద్భుతములను ప్రదర్శించు ఘనత నేడు మరే ప్రవక్తకు లభించలేదు. ఆ ఘనత కేవలం ఇస్లాంను స్థాపించిన మహా ప్రవక్తకే గలదు. కావున చిరకాలం కీర్తింపబడు సజీవ ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమేనని ఈ ఒక్క విషయము ద్వారనే తెలుస్తుంది. వారి పావనమైన ఆత్మ, దివ్య శక్తి వలన ప్రతి యుగంలో ఒక దైవ సంపన్నుడు అవతరించి దైవత్వపు నిదర్శనము నిచ్చును."

( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 413-414, ఎడిషన్ 1985)

మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయి, సామర్థ్యత, వినయం, విధేయతను గూర్చి మరియు అల్లాహ్ తాలా వరకు చేరుటకు వారిని అభిమానించాలనే దైవాదేశమును గూర్చి తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి:

"ఒకవేళ అనుగ్రహం లేనిచో మోక్షం లభించదని హదీసులో పేర్కొనడం జరిగినది. కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మోక్షం లభిస్తుంది. ఇదే అంశంను గూర్చి మరో హదీసు ద్వారా తెలియు విషయం ఏమిటనగా, హజ్రత్ ఆయిషా (ర) గారు ఈ విధముగా ఉల్లేఖించిరి.: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా అనుగ్రహం లేనిచో ఎవరికి మోక్షం లభించదు. హుజూర్ మీకు కూడ ఇదే పరిస్థితియా? అని అడుగగా, హుజూర్ (స) తలపై చేయి పెట్టి అవును అని సమాధానం ఇచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ వాక్యము అల్లాహ్ తాలా యొక్క సంరక్షుడనే తత్వం నుండి స్వీకరించిన సంపూర్ణ భక్తికి నిదర్శనం. మేము స్వయముగా అనుభవంతో తెల్పుచున్నాము. అనేక సార్లు పరిక్షించి చేసాము. కాదు కాదు మేము ఎల్లప్పడు గ్రహించినది ఏమనగా, వినయ, విధేయతలు అత్యున్నత ప్రామాణికానికి చేరినప్పడు మా ఆత్మ భక్తి శ్రద్ధలలో ప్రవహించుచూ, అలా సర్వోన్నతుడు, సర్వంను అనుగ్రహించు అల్లాహ్ సన్నిధికి చేరును. అప్పడు ఒక కాంతి వంతమైన తేజస్సు ఆకాశం నుండి క్రిందికి వచ్చును. ఆ దృశ్యం చూపరులకు ఒక కాలువ పరిశుభ్రమైన మరో కాలువలో కలుస్తున్నట్లుగా గోచరించును. కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతలు ఏఏ స్థానాలలో అత్యుంన్నత ప్రామాణికమునకు చేరినట్లు గోచరించునో ఆయా స్థానాలలో అంతే ప్రామాణికముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ ఆచరణల ద్వారా చూపించిన విధముగా, వారికి దైవదూతల సహాయ, సహకారములు, ప్రకాశవంతమైన ఉషస్సు వలే అందించబడును. చివరికి వారి (స) శుభముల, అనుగ్రహముల పరిధి ఎంత విశ్వత స్థాయికి చేరుననగా చిరకాలం వరకు వారి (స) ఉదాహరణగా, ప్రతిచాయగా కనిపిస్తూనే ఉండును. కావున ఈ కాలంలో వర్షించుచున్న అల్లాహ్ యొక్క అనుగ్రహము, శుభములు కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలన లభించును. మరల వారు (స) ఇట్లనిరి: వాస్తవమేమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లం అనుసరణలో లీనము కానంత వరకు స్వచ్ఛమైన సత్కార్యమును, దైవానుగ్రహమును పొందువారు కాజాలరు. అంతేగాకా అత్యున్నత ప్రామాణికమునకు పరిశుద్ధ ఆత్మ చేరినప్పడు లభించే అతని బహుమానాలు, శుభములు, విజ్ఞతను, వివేకమును, సత్య స్వప్నములను కూడ పొందలేరు. ఇందుకు నిదర్శనము పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ లభించును. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. **"ఖుల్ ఇన్‌కుంతుం తుహిబ్బునల్లాహా ఫత్తబిఊనీ యుహ్బిబ్‌కుముల్లాహు"** ( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 203-204, ఎడిషన్ 1985) ఒకవేళ నీవు అల్లాహ్ తాలా ప్రేమను పొందగోరినచో , నన్ను అనుసరించుము. అప్పడే అల్లాహ్ ప్రేమించును.

మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవతరించడంలోగల ఆంతర్యమును తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"గతంలో అనేక సందర్భాలలో నేను మీముందు ప్రస్తావించాను, మరల నేడు కూడ మీ ముందు ప్రస్తావించడం వృధా కాదని భావిస్తున్నాను. ఆ అంశం ఏమనగా, అల్లాహ్ ప్రపంచములో ప్రవక్తలను పంపడంలో మరియు చివరికి ప్రపంచ మార్గదర్శనం కోసం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను, పవిత్ర ఖుర్‌ఆన్‌ను అంతరింప జేయడంలో గల ఉద్దేశమేమిటి?. ప్రతి వ్యక్తి ఏదో ఒక లక్ష్యమును దృష్టి యందుంచుకొని పనులు కొనసాగిస్తాడు. అలాంటప్పడు అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఏ ఉద్దేశం, ఏ లక్ష్యము లేకుండా అవతరింప జేసాడనడం వారిని అగౌరవ పర్చడం మరియు కించపర్చడమే అవుతుంది. ఎందుకనగా అల్లాహ్ తాలా వైపు ఒక వృధా కార్యమును సూచించడం జరుగుతుంది. వ్యర్థ విషయమవుతుంది. ఇది అల్లాహ్ వైపు సూచించడం జరుగుతుంది. కాని వాస్తవానికి అల్లాహ్ తాలా పవిత్రుడు, సర్వశ్రేష్టుడు. కావున పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవరింపజేయడం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పంపడం ద్వారా ప్రపంచమంతటికి కరుణామయుడుగా ఆదర్శవంతుడిగా నిలుపదలెచను. ఈ విషయంను గూర్చియే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను: **వమా అర్సల్నాక ఇల్లా రహ్మాతన్ లిల్ ఆలమీన్**, (అన్బియా: 108) అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్ అవతరణను గూర్చి తెల్పుచూ **హుదన్ లిల్ ముత్తకీన్** (బఖ్రా: 3) అని తెలిపెను. ఇవి ఎంత గొప్ప కార్యములనగా వీటికి ప్రపంచములో మరెక్కడా ఉదాహరణలు లభించవు.

( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 340 ఎడిషన్ 1985)

మరల పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఘనతను గూర్చి వివరించుచూ, గత గ్రంథములన్నింటిలోని విశిష్టతలన్నియు పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏకం చేయబడినవని, కేవలం కథనాల రూపంకగా కాకుండా ఒక విశ్వాసి కోసం పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథం ఒక ప్రణాళిక అని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి:

"పూర్వపు ప్రవక్తలలో గల విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఉనికిలో ఏ విధముగా ఏకం చేయాలని అల్లాహ్ తాలా నిర్ణయించుకునట్లుగా, గత గ్రంథాలలోని విశిష్టతలను, ప్రత్యేకతలను కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏకం చేయుటకు నిశ్చయించుకొనెను. అదే విధముగా గత వివిధ సమాజంలో గల ప్రత్యేకతలను కూడ ఈ సమాజంలో ఏకం చేయాలని నిశ్చయించుకోవడం జరిగినది. కావున మనము ఆ విశిష్టతలను తమలో ఏర్పర్చుకోవాలని అల్లాహ్ తాలా కోరుచున్నాడు. ఎంతటి గొప్ప గొప్ప విశిష్టతలను మనలను అలవర్చుకొమ్మని అల్లాహ్ తాలా మనలను ఆదేశించడం జరిగినదో, ఆ విశిష్టతలకు తగిన సామార్థ్యములను కూడ మనకు అనుగ్రహించడం జరిగినదనే విషయంను మరిచిపోకూడదు. ఎందుకనగా అందుకు అనుగుణంగా సామార్థ్యములు లేనిచో మానవుడు వాటిని ఏ పరిస్థితిలోను ఏ విధముగా పొందలేడు. అందుకు ఉదాహరణ ఈ విధముగా గలదు. ఒక వ్యక్తి ఒక వర్గము వారిని విందుకు ఆహ్వానించినప్పడు ఆయా వర్గము వారికి అనుగుణముగానే వంటకాలు సిద్ధము చేయించును. అందుకు తగినట్లుగానే స్థలంను ఏర్పాటు చేయును. విందు వెయ్యి మందిని ఆహ్వానించి కేవలం కొందరు కూర్చునుటకు సరిపడునంతగానే పందిరి వేయడం అనేది ఎన్నడు జరుగదు. విందు వెయ్యి మందికి ఇస్తున్నప్పడు స్థలంను కూడ అందుకు తగినట్లు గానే సిద్ధము చేయును. ఆహ్వానితుల అవసరాలను తప్పకుండా దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయడం జరుగును. అదే విధముగా దైవగ్రంథము కూడ ఒక విందు. ఒక ఆతిథ్యం. పవిత్ర ఖుర్‌ఆన్ ఒక విందు, ఒక ఆతిథ్యంను ఇచ్చుటకు ప్రపంచమంతటిని ఆహ్వానిస్తుంది. ప్రపంచమంతటికి ఈ గ్రంథము ఒక విందు. ఈ విందు కోసం అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన స్థలం మానవుని సామర్థ్యములు, ఆ సామర్థ్యములే కూర్చునే చోటు. అందుకే పవిత్రఖుర్‌ఆన్‌లోని ఫలానా ఆదేశమును పాటించే శక్తి మాకు లేదని మానవుడు తెలుపడం చాలా తప్పడు విధానం. కష్టతరమైన పని. మానవుడు ఆచరించుటకు కావలసిన శక్తి , సామర్థ్యములన్నింటిని అల్లాహ్ తాలా మానవునికి ప్రసాదించినాడు. మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: ఈ సమాజంలోని ముసల్మానులలో గల స్వచ్ఛమైన ముస్లింలకు అది కూడ ప్రత్యేకించి తమ విశ్వాసమును కాపాడుకొను వారికి ఆ సామర్థ్యములను ప్రసాదించడం జరిగినది. సామర్థ్యములు లేకుండా ఏ పని చేయలేరు. ఒకవేళ ఎద్దులు, కుక్కలు మరియు ఇతర జంతువుల ముందు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు వినిపించినచో అవి వాటిని అర్థం చేసుకోలేవు. ఎందుకనగా వాటికి ఈ పవిత్ర బోధనలను అర్థం చేసుకొను శక్తి, సామర్థ్యములు లేవు. కాని అల్లాహ్ తాలా ఆ బోధనలనుండి మనము ప్రయోజనం పొందుటకు మనకు ఆ శక్తి సామర్థ్యములను ప్రసాదించాడు.

(మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 340-341, ఎడిషన్ 1985)

అందుకే మానవుడు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ఆచరించే శక్తి సామర్థ్యములు మాకు లేవని తనను తాను జంతువుగా భావించు కోకూడదు. అల్లాహ్ తాలా స్వచ్ఛమైన ముస్లింలకు ఆ శక్తులను ప్రసాదించాడు, కావున పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల కనుసారం ఆచరించుటకు, వాటిని మెరుగు పర్చుకోవడం మానవుని కర్తవ్యం.

మరల ఇస్లాం మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గౌరవంను దృష్టియందుంచుకొని ముస్లింలు ఏవిధమైన నడవడిక నడవాలి?, నేడు అన్నింటికన్న గొప్ప ఆరాధన ఏమిటి? అనే విషయములను ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి:

"నేటి కాలంలో ఇస్లాంపై జరుగుచున్న కుట్రలను, కుతంత్రాలను దూరం చేయుటకు ముసల్మానులు తప్పనిసరిగా తమ వంతుగా బాధ్యత తీసుకున్నచో అదియే అన్నిటికన్న గొప్ప ఆరాధన అనబడును. ఈ కుట్రలను దూరం చేయుటకు ప్రతి ముస్లిం కొంత వరకు ప్రయత్నించాలి. నేటి కాలంలో ఇస్లాంపై దూషణలు, వ్యర్థ ప్రసంగాలు అధికముగా వ్యాపిస్తున్నాయి. కావున తమ ఉపన్యాసముల ద్వార, తమ విజ్ఞానం ద్వార తమలో గల శక్తి యుక్తులను ప్రతి ఒక్కరు వినియోగిస్తూ ప్రపంచములో గల ఈ వ్యర్థాలను దూరం చేయుటకు స్వచ్ఛతతో పాటుపడాలి. ఒకవేళ ఈ ప్రపంచములోనే సు:ఖం, విశ్రాంతి లభించినచో ఏం ప్రయోజనం?. ప్రపంచపు గౌరవమునే ఆశించినచో ఏం లాభము?. అనంతమైన పరలోక పుణ్యమును ఆశించుము. అల్లాహ్ తాలాకు తన దైవత్వం పట్ల గల ఉత్సాహం వలె, దైవ ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చుటకు అలాంటి ఉత్సాహం ప్రతి ముస్లింకు ఎంతైనా అవసరం. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి పీడితుడు ప్రపంచములో మరెక్కడైన దొరకునో అన్వేషించండి. వారిపై దుమ్ము దూళి వేయడమే గాకుండా, వారిని దూషించని ఏ దూషణ లేదు. ఇది ముస్లింలు నిశబ్ధం వహించవలసిన సమయమేనా?. ఒకవేళ ఈ సమయంలో ఒక వ్యక్తి ముందుకు వచ్చి, సత్యము ద్వారా అసత్యాన్ని నోరు మూయించనిచో, అవిశ్వాసులు నిస్సిగ్గుగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించితూ, వారి(స) పై నిందలు వేయుచూ ప్రజలను మార్గ భ్రష్టులను చేయుచున్నచో ఇలాంటి పరిస్థితులలో చలించకుండా కూర్చునే వారిని అసమర్థుడు గాకా మరేమంటారు. కావున తమకున్న విజ్ఞానం, అవగాహనను ఈ మార్గంలో ఖర్చు చేయండి. మీకు గల విజ్ఞానాన్ని ఈ మార్గంలో మీ ధర్మము కోసం ఖర్చు చేస్తూ, ప్రజలను ఈ కష్టాల నుండి కాపాడండి. ఒకవేళ మీరు దజ్జాల్‌ను సంహరించకున్నను, అది కాలక్రమేపంగా స్వయముగా అంతరించిపోవునని హదీసులో తెల్పబడినది. " ప్రతి విశిష్టత గోప్యత గలవారిదే" అనే జాతీయం కూడ గలదు. 13 వ శతాబ్ధము నుండి ఈ కష్టాలు ప్రారంభమైయినాయి. ఈ కష్టాలు దూరమయ్యే సమయం ఆసన్నమైనది. కావున ప్రతి ముస్లిం తన సామర్థ్యమనకు అనుగుణముగా తప్పక ప్రయత్నించవలెను. ప్రకాశవంతమైన తేజస్సును ప్రజలకు చూపించవలెను. "

( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 394-395, ఎడిషన్ 1985)

నేను ముందుగా తెల్పినట్లు ఈ ప్రకాశవంతమైన తేజస్సును ప్రజలకు చూపించుటకు, ప్రపంచములో వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేసెను. వారి బైఅత్ చేసినందున మనము అదృష్ట వంతులము. నేడు ఈ కార్యమును ముందుకు కొనసాగించుట కూడ మన బాధ్యతయే.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బరాహీనే అహ్మదియ్యాలో గల ఒక సువార్త వాణిని గూర్చి ఇట్లు వివరించిరి: " సల్లూ అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ సయ్యిద్ వుల్దే ఆదం వ ఖాతమున్నబియ్యీన్" అనగా ముహమ్మద్ మరియు ముహమ్మద్ వంశస్థులపై దురూద్ పంపుము. ఆదము సంతానానికి నాయకుడు, ప్రవక్తలందరి కన్న శ్రేష్ఠుడు సల్లల్లాహు అలైహి వసల్లం. మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: అన్ని స్థానాలు, అన్ని విశేషములు, అన్ని అనుగ్రహములు కేవలం వారి (స) వలననేని, వారిని అభిమానించడం వలనే సాధ్యమని ఈ సువార్త వాణి తెలియ జేయుచున్నది. అల్లాహ్ తాలా ఎంతో పవిత్రుడు, ఈ సృష్టికి మూల కారకుడు, గౌరవ పూజ్యులైన వీరి (స)లో ఎన్ని ఉన్నత స్థాయిలు గలవో, ఎన్ని రకాల సామిప్యములు గలవో చూడండి. వారిని ప్రేమించే వారు దేవుని ప్రేమికులగుదురు. వారి (స) కి సేవ చేసుకొను వారు ప్రపంచ నాయకుడుగా ఎదుగుతారని తెల్పుచు ఇట్లు తెల్పిరి:

అనగా నా ప్రేమికుని వలె మరే ప్రేమికుడు లేడు. సూర్యునికి, చంద్రునికి కూడ ఆ విలువ లేదు. వారి (స) లాంటి రూపు రేఖలు గల వారు ఎక్కడ ఉండగలరు. నా ప్రేమికుడు కల్గి ఉన్న వసంతము కన్న అందమైన తోట మరెక్కడ ఉండును.

(బరాహీనే అహ్మదియ్య రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 597-598)

దురూద్‌ను ఏ సంకల్పముతో పంపవలనో తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి:

"అల్లాహ్ తాలా తన శుభములను సంపూర్ణముగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరింపజేయాలి, సంకల్పముతో దురూద్ పంపవలెను. వారి(స)ని ప్రపంచమంతటికి శుభముల మూలారంభముగా మార్చాలి. వారి (స) గౌరవంను, పేరు ప్రతిష్ఠలను ఈ ప్రపంచములోనే గాకుండా పరలోకములో కూడ బహిర్గతమొనర్చాలి. కష్టాలలో ఉన్నప్పుడు ఎంతటి ఏకాగ్రతతో మనము దుఆ చేయుదుమో, అంతే ఏకాగ్రతతో ఈ దుఆను మనస్ఫూర్తిగా పఠించాలి. ఏదేని కష్టము సంభవించినప్పడు మానవుడు ఆవేధనతో చేసినట్లు గానే దురూద్ షరీఫ్ పఠించుచూ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని గూర్చి కూడ దుఆ చేయవలెను. అంతకన్న ఎక్కువ శ్రద్ధను చూపుచూ, ఏకాగ్రతను పాటించిచూ దుఆ చేయవలెను. ఫలితముగా నాకు పుణ్యము లభించును అనే ఆలోచనలు లేకుండా నిస్వార్ధముగా, కేవలం దైవ శుభములన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలై హి వసల్లం గారిపైనే అవతరించాలని, వారి వైభవం ఉభయ లోకాలలో మెరుస్తుండాలని దుఆ చేయాలి. "

(మక్తూబాతే అహ్మద్ సంపుటి 1, పుట 523, ఎడిషన్ 2008)

కావున శత్రువు ఏమైనా అనుకోవచ్చును. మాపై ఏ నిందలైనా మోపవచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ మా హృదయములో ఉన్నది. వారు ఖాతమున్నబియ్యీన్ అనే భావము అందరి కన్న ఎక్కువగా మాకే తెలియును. మాకు ఈ విజ్ఞానమునంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రసాదించినారు. శత్రువు చేయు ప్రతిఒక్క దాడి, దౌర్జన్యము తరువాత పూర్వము కన్న ఎన్నో రేట్లు మనము మన విశ్వాసంలో ముందంజ వేయువారమగుదుము గాకా!. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గతము కన్న అధికముగా దురూద్ పంపు వారమగుదుము గాకా!. తద్వారా ముస్లింలకు వారి స్థాయిని గూర్చిన సరైన భావము అర్థమగును గాకా!. మార్గ భ్రష్టులైన ఈ ముస్లింలు కూడ సన్మార్గము పొందుదురు గాకా!. ప్రపంచములో ఇస్లాం అందమైన బోధన వ్యాపించును గాకా!. (ఆమీన్)

## విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ

رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ۝ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ۝

"ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిదహ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్




ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

# జుమా ప్రసంగము

ఎవరి కనులపై ముసుగు పడియున్నదో, మేము నమ్మమని నిర్ణయించుకున్న వారికి అల్లాహ్ తాలా సహాయములు, సంకేతములు కనిపించవు. ప్రవక్తలను నిరాకరించు వారి పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేమనగా సంకేతములను చూచి కూడ మాకు సంకేతములు చూపమని అందురు. వారు హద్దులు దాటిపోయినందున అల్లాహ్ తాలా వారి హృదయములను మూసివేయును. కనుక వారు సత్యమును పొందలేరు. కొన్ని సార్లు ప్రవక్తకు సహకారము అందించుచు అల్లాహ్ తాఆల వారిని గుణపాఠ సంకేతముగ చేయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సత్య నిదర్శనము కోసం అల్లాహ్ తాలా యొక్క అనేక సంకేతములను వారి (అ) హక్కులో పూర్తి గావించబడినవి చూపిరి. ఆ తరువాత  తమ హక్కులో పూర్తి గావించబడిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణులను కూడ చూపిరి. కాని ఈ ధార్మిక గుత్తాధిపతులు స్వీకరించకపోవడమే గాకా, సమాజంను కూడ మార భ్రష్టులను  చేసిరి..

అది ప్రతి రోజు పూర్తి అగుచున్న ఒక మహా గొప్ప సంకేతమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచూ ఇట్లనిరి. అల్లాహ్ తాలా నాకొక దుఆ సువార్తవాణి ద్వారా నేర్పించెను. ఆ దుఆ బరాహీనే అహ్మదియ్యాలో గలదు. **"రబ్బి లా తజర్నీ  ఫర్దన్ వ అంత ఖైరుల్ వారిసీన్"** అనగా నన్ను ఒంటరిగా వదలకుము. ఒక సమూహమును సిద్ధము చేయుము.

గత కొద్ది రోజుల క్రితం రబ్వాలో తహ్‌రీకె జదీద్ కార్యాలయములు, జియావుల్ ఇస్లామ్ ప్రెస్ పై ప్రభుత్వ పోలీసు ప్రత్యేక సంస్థ దాడి చేసి ఇద్దరు మురబ్బిలను, మరికొందరు కార్యకర్తలను తీసుకెళ్లినారు. స్పందనగా కొందరు రబ్వాను నుండి నాకు ఉత్తరము వ్రాసినారు. వీరిలో స్త్రీలు కూడ యున్నరు. మేము ఈ విషయములతో భయపడే వారము కాదు. మా విశ్వాసములు గట్టిగా యున్నవి, సదా యుండును. ఈ సంఘటనను చూచినను మేము ప్రతి కష్టమును ఎదురింతుము, ప్రతి త్యాగమును సమర్పింతుము.  ఈ స్ఫూర్తియే ప్రతి విశ్వాసునిలో యుండవలెను.

మనము రోజు అల్లాహ్ తాలా సహాయపు క్రొత్త క్రొత్త దృశ్యములను చూస్తున్నాము. ఇతర ప్రజలు ఇతర జాతులు పూర్తిగా సాధారణ స్థాయికి దిగజారి పోయిన ఆ దృశ్యములను కూడ మనము చూచెదము. ఇన్ షా అల్లాహ్. కాని మనలో, మన సంతానములో కూడ ధార్మిక స్ఫూర్తి నింపుకొవలసిన అవసరము మనకు గలదు. తద్వారా అల్లాహ్ తాలా మనకి దృశ్యములను చూపును.

కావున నేడు కూడ దిల్లి జమాఅత్ సభ్యులు వివేకంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును అందించుటకు ప్రణాళికలు రూపొందించు కోవాలి. దేవుని దయ వలన పుస్తక ప్రదర్శనశాలల ద్వార సందేశం చేరవేయు అంశంలో చాలా వరకు ముందున్నారు. కాని ఇతర ముస్లింల నుండి వ్యతిరేకత కూడ వచ్చును. కావున వారికి కూడ తప్పని సరిగా ఈ సందేశాన్ని అందజేయాలి. వీటన్నింటికన్న ముఖ్యమైనది దుఆ,

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 23 డిసెంబర్ 2016 ( 23 ఫతహ్ 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

అహ్మదియ్య జమాఅత్‌నకు వ్యతిరేకత, వ్యతిరేకులచే, జమాత్ వ్యక్తులపై చేయబడు హింసలు ఏదో క్రొత విషయము కాదు. సందేశహరుల జమాఅత్ వ్యతిరేకత కూడ క్రొత్త విషయమేమి కాదు. షైతానులందరు ఏకమై ఈ వ్యతిరేకతకు పాల్పడుతారు. సందేశహరులను, వారిని విశ్వసించే వారిని గురించి ఉలమాలు,  నాయకులు చిత్ర విచిత్ర మాటలు మాట్లాడుచూ అమాయక ప్రజలను రెచ్చగొడుతారు. విద్వేష అగ్ని జ్వాలలను రాజేయుటకు ప్రయత్నిస్తారు. ప్రతి ప్రవక్తకు వ్యతిరేకత ఎదురగునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపి ఈ విషయమును స్పష్టము చేసెను. వ్యతిరేకతను ఎదుర్కొనని ప్రవక్తయే లేడు. ప్రవక్తలు పరిహసంనకు కూడ గురైరి. వారి కార్యములలో అడ్డంకులు సృష్టించుటకు కూడ షైతాన్ ప్రయత్నించును. అహ్మదియ్య జమాఅత్ ఎదుర్కొంటున ఈ విషయము ఏదో క్రొత్త విషయము కాదు. ఈ విషయమును అల్లాహ్ తాలా తెలుపుచు పవిత్ర ఖురాన్‌లో ఇట్లనెను. వకజాలికా జ అల్నా  లి కుల్లి నబియ్యిన్ అదువున్ షయాతీనల్ ఇన్‌సి వల్ జిన్ యూహి బా అజుహుం ఇలా బ ఆజిం జక్‌రుఫుల్ ఖౌలూ ఘురూర్. (అల్ అన్ ఆమ్;113) అనగా ఈ విధముగానే మేము జిన్నాతులలో, మానవులలో గర్వితులను  షైతానులుగా మార్చి ప్రతి సందేశహరునికి శత్రువుగా చేసి పంపితిమి. వారిలో కొందరు కొందరిని కల్పితమైన మాటలతో మోసగించుచు పంపబడుదురు.

అల్లాహ్ తాలా యొుక్క ఈ విషయము కూడ నేడు సత్యమగుచున్నది. ఈ దుష్ట ఉలమాలు ధర్మము పేరున మోసగింతురు. మోసము చేయుచు సాధారణ ప్రజలను రెచ్చగొడతారు. వివిధ ప్రాంతాలకు చెందిన కొందరు నాయకులు కూడ వీరితో జత కట్టిరి. వాస్తవ రహిత, నిరాధార విషయములను వీరు హజ్రత్ మసీహ్ మౌవుద్ (అ), వారి జమాఅత్‌నకు అంటగట్టుచున్నారు. జమాఅత్ గురించి వీరు మాట్లాడుచున్న మాటలు, ఇతర విషయములు లేదా హజ్రత్ మసీహ్ మౌవుద్ (అ) తో చేయుచున్న పరిహాసము గురించి సందేశహరులతో ఇలాగే జరుగునని అల్లాహ్‌తాలా పవిత్ర ఖురాన్‌లో ముందే తెలిపెను. వారి గురించి అబద్ధము కూడ చెప్పబడును. వారు పరిహసించ బడుదురు కూడ. విశ్వాసముపై నిలిచియున్న అహ్మదీ ఎదుర్కొంటున్న ఈ వ్యతిరేకతలను, మనలను ఇబ్బంది పెట్టుట ఒక నిజమైన అహ్మదీ యొుక్క విశ్వాసమును పెంచుటకు కారణమగును. కాని అహ్మదియులైన మనపై హింసలు హద్దులు దాటినవి, ఇక మనము ఈ హింసలకు ప్రతి హింసతోనే సమాధానము చెప్పాలి, ఎంత కాలము మనము బాధలు బరించాలని అనే వారు కొందరు అహ్మదీయులు కూడ యున్నారు. ఇలా అనే వారు ఒక్కరిద్దరె కావచ్చును. వారు నవయువకుల మనసును మార్చుటకు ప్రయత్నిస్తారు. మనము మన హక్కుల సాధనకు ప్రాపంచిక మర్గములను అనుసరించాలని అందురు. ఇవి మూర్ఖత్వపు మాటలు. అతి ఘోరమైన ఆలోచన. లేదా వీరు మనోభావాలకు లోనై మన ప్రాథమిక బోధన ఏమిటో మర్చిపోతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మనతో ఏమి ఆశించుచున్నారు. ఈ బాధలను, ఇబ్బందులను భరించుటకు వారు తన జమాఅత్‌కు ఏమి ఉపదేశించిరి. లేదా  ఇటువంటి వారు కొందరు సానుభూతిని వ్యక్త పర్చుతూ జమాఅత్‌లో విభేదమును సృష్టించదలచినారు. జమాఅత్ పెరుగుచున్న కొద్ది వ్యతిరేకులు వివిధ మార్గములలో దాడులు చేయుదురు. విభిన్న పద్ధతులను పరీక్షించుచున్నారు. ఇది కూడ ఒక మార్గము కావచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తాలా

విజయము, ప్రగతి వాగ్దానములు చేసియున్నాడు. కాని హింసకు ప్రతిహింస గాకుండా ఆప్యాయత, ప్రేమానురాగము, దుఆల వైపు శ్రద్ధ వహించి సమాధానమును ఇవ్వవలెను. జమాఅత్ ప్రగతి, శత్రువు వినాశనము దుఆలతోనే అగును. ఇన్‌షా అల్లాహ్. ఈ విషయమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పదే పదే నచ్చజెప్పిరి. కనుక తమ స్థితులను అల్లాహ్ తాలా బోధనానుసారము మార్చుకొంటూ తమలో నిష్టాపరతను కల్పించుకొని అల్లాహ్ తాలా ఆస్థానములో మోకరిల్లుము. మసీహ్ మౌవూద్ శాంతి దూతగా రావలసి యుండెను, కనుక వచ్చిరి. నా మార్గములు సరళమైనవి కావని, వీటిలో చాలా ఇబ్బందులు గలవు. మనోభావాలను కూడ చంపుకోవలసి వచ్చును. ప్రాణ, ఆర్థిక నష్టమును కూడ భరించవలసి యుండునని వారు మొదటి రోజే తనను విశ్వసించేవారికి స్పష్టము చేసిరి. అల్లాహ్ తాలా కృపానుసారము ఈ మార్గములో జమాఅత్ సభ్యులు అన్ని రకాల త్యాగములు చేయుచు వచ్చుచున్నారు. నేను గత ఖుత్బాలో చెప్పినట్లు శత్రువుల దాడుల వలన మేము భయపడడం లేదు, మా విశ్వాసములు దృఢ మగుచున్నవని నాకు వ్రాయుచున్నారు కూడ. కాని ఒకరిద్దరు కూడ జమాఅత్ బోధనకు విరుద్ధముగా మాట్లాడినా అది కుట్రకు దారి తీయును. ప్రత్యేకంగా ఇటువంటి విషయములు వాట్స్‌ఆప్, ట్విట్టర్ లేదా ఫేస్ బుక్ ద్వారా లేదా మరో మార్గముచే పంచుకున్నపుడు మనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుటకు శత్రువులకు మరింత అవకాశము నిచ్చినట్లు అగును. వ్యతిరేకుల హింస, దౌర్జన్యమునకు బదులుగా మనము హింస, దౌర్జన్యము చేయకూడదనే బోధనను మనము పాటించుచు వచ్చినాము. ఇలా మనము వ్యక్త పరచకూడదు. ఆయుధములతో ప్రభుత్వమును మనము ఎదురించకూడదు. నేను చెప్పినట్లు మనము దుఆ అను ఆయుధముతో పోటీ చేయవలెను. అల్లాహ్ తాలా సహాయము అతని, ఆప్యాయతను పొందదలచినచో శత్రువు దాడులు, హింసలకు సహనము, దుఆలతో సమాధానము ఇవ్వవలెను. అప్పడే మనము సఫలములను చూడగలమని హజ్రత్ మసీహ్ మౌవుద్ (అ) మనకు బోధించిరి. మరొక చోట వారు (అ) ఇట్లనిరి.

అనగా, "ఓ ప్రియులారా!. స్వచ్ఛత, నిజాయితి లేకుండా స్థానమును సాధించలేము. పరిశుభ్రమైన, పావనమైన నీటి బింధువుగా మారుము. ఎందుకనగా అట్టి నీటి బింధువుతోనే ముత్యాలు, వజ్రాలు రూపుదిద్దుకొనును. మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: నా జమాఅత్‌లో చేరిన ఓ నా మిత్రులారా!, అతడు రాజి పడే విషయములు మీకు, మాకు అనుగ్రహించు గాకా!. నేడు మీరు అల్పులుగా భావించబడుచున్నారు. చిన్న చూపుకు గురి అవుచున్నారు. ధర్మస్థాపన అయిన కాలము నుండి గల అల్లాహ్ తాలా సాంప్రదాయము ప్రకారమే మీకు ఆపదలు ఎదురవుచున్నవి. మీరు మోసపోవాలని నలువైపుల ప్రయత్నము చేయబడును. మీరు అన్ని రకాలుగా ఇబ్బందికి గురి చేయబడుదురు. వివిధ రకాల మాటలు మీరు వినవలసి వచ్చును. మిమ్ము నాలుక లేదా చేతితో బాద పెట్టు ప్రతి వ్యక్తి తాను ఇస్లాంకు సేవచేయుచున్నానని భావించును."

మన వ్యతిరేకులు వారి విజ్ఞాన రహితము వలన అహ్మదియ్యత్ కు విరుద్ధముగా పోరాడడమే అసలైన ఇస్లాం సేవయని మౌల్వీలు సాధారణ ప్రజల హృదయాలలో విషమును సృష్టించి మనపైకి రెచ్చగొడుతుంటారు. ప్రజలు కూడ తాము ఇస్లాంకు సేవ చేయుచున్నామని భావిస్తుంటారు.

వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: "అన్ని రకాలుగా పరీక్షించబడుటకు ఆకాశం నుండి కూడ కొన్ని ఆవదలు సంభవించును. మీరు విజయులగుటకు కేవలం నోటి మాటలతో గాకుండా ఆచరణ్మాతకముగా నిరూపించుకోవలెను. పరిహాసమునకు బదులు పరిహాసము, తిట్లకు బదులు తిట్లు తిట్టినచో సరిపోదని గుర్తుంచుకొనుము. ఒకవేళ మీరు ఈ మార్గములను అనుసరించినచో మీ హృదయములు కఠినమైపోవును. మీలో కేవలం మాటలు మాత్రమే మిగిలిపోవును. వాటిని అల్లాహ్ తాలా ద్వేషించును. అయిష్టతను చూపును. కావున మీరు రెండు శాపములను అనగా ఒకటి దేవునిది, రెండవది మానవులది తమపై వేసుకొనకుము."

(ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట546-547)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించిన బోధనలను ఆచరిస్తూ, వారు చూపిన మార్గ దర్శనమును అనుసరించవలెను. మనము దూషణకు బదులుగా దూషించి, పీడనమునకు బదులుగా పీడనమును సృష్టించి, చట్టమును చేతిలోకి తీసుకొని సమాధానం ఇవ్వకూడదు. పాకిస్తాన్ లేదా ముస్లిం దేశాలలో మనము సక్రమమైన పద్ధతిలో రక్షణ కోరినా కూడ చట్టము మనకు సహకరించుటకు బదులు శత్రువుకు సహకరించుటను తరుచు మనము చూస్తునే ఉన్నాము. మౌల్వీలను అదుపులో పెట్టుకోలేక న్యాయస్థానములు పీడిత అహ్మదీయులకుబెయిల్ ఇవ్వడం లేదు. బెయల్ ఇచ్చినచో నీ స్థితి ఎలా ఉండునో ఒక్కసారి ఆలోచించుకొనుమని న్యాయస్థానముల బయట నిలుస్తూ మౌల్వీలు న్యాయ మూర్తులకు హెచ్చరికలు పంపుదురు. కావున న్యాయమూర్తులు భయంతో తీర్మాణం చేయకుండా తేదీలకు తేదీలు మారుస్తుంటారు. చట్టమును అమలు పరుచే శాఖలు మనకు సహకరించుటకు సిద్ధముగా లేవు, న్యాయ మూర్తులు కూడ ధైర్యం చూపడం లేదు. దేశములో అశాంతి సృష్టించుట మన బోధన కాదు. కావున అల్లాహ్ తాలాను ఆశ్రయించి అతిగా దుఆలు చేయుటయే ఏకైక మార్గము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: "దుఆలు మరియు అవి స్వీకరించు సమయంలో గల కాలంలో కొన్ని సందర్భాలలో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఇబ్బందులు కూడ ఎంత ఘోరముగా వచ్చుననగా మానవుడు ధైర్యమును పూర్తిగా కోల్పోవును. కాని నిశ్చల స్వభావికులు, సజ్జనులు ఆ ఇబ్బందుల, కష్టాల కాలంలో కూడ తమ సంరక్షకుని నుండి సహాయపు సువాసనను పీల్చుకొందురు. వీటి తరువాత దైవ సహాయం అందునని తమ దివ్య దృష్టితో వీక్షించును. ఈ కష్టాలు రావడంలో గల ఆంతర్యమేమనగా దుఆల కోసం ఉత్తేజం జనించును. ఎందుకనగా ఆవేధన, బాధ ఎక్కువైన కొలది ఆత్మలు కరిగిపోవును. ఇది కూడ దుఆలు ఆమోదం పొందుటకు ఒక సాధనమగును. మానవుని హృదయం కరిగిపోయినప్పడు, రోధించినప్పడు, ఆర్తనాధాలు చేసినప్పడు అల్లాహ్ తాలా స్వయముగా దుఆ స్వీకరింప బడుటకు కారకాలను సృష్టించును. అందుకే ఎప్పడు భయపడకూడదు. అసహనం, అనిశ్చితి వలన మన అల్లాహ్‌ను గూర్చి మనము చెడుగా భావించుకోకూడదు.

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 434,435. ప్రచురణ 1985)

ఇది మన బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు వాస్తవముగా సత్యమైనవే. అంతేగాకా అల్లాహ్ తాలా ఖచ్చితముగా దుఆలను స్వీకరిస్తాడు. కావున అల్లాహ్ తాలా మన నుండి ఆశించిన దుఆల ప్రామాణికమునకు మనము చేరినామా? లేదా? అని పరిశీలించుకోవాలి. మనము ప్రాపంచిక సాధనాల వైపు గాకుండా దుఆలు స్వీకరించబడు ప్రామాణికమునకు చేరుకొను విధముగా మనము మన ఆత్మను కరిగించుకున్నామా?. ఆ ప్రామాణికములను కేవలం అల్లాహ్ తాలాయే ఎరుగును. మనము ప్రయత్నించిన కూడ ఆ ప్రామాణికమును తెలుసుకోలేము. అందుకే మేము ఆ స్థాయికి చేరినామని ఎవరు కూడ ప్రకటించలేరు. అయినా కూడ మనలో ఏదేని లోపమున్నచో ఆ దుఆలు స్వీకరించబడవు. కావున మన పని స్థితి మనకు తెలియదు. ఎందుకనగా అల్లాహ్ తాలాయే సర్వజ్ఞుడు.

మన పని కేవలం సహనం మరియు దుఆలతో అల్లాహ్ తాలాను పట్టుకోవడం. ఒకవేళ ఎవరైన కూడ అసహనం ను వ్యక్త పర్చినచో వారు వారికే నష్టమును కల్గించుకొందురు. బాధలలో ఉన్న వివిధ దేశ అహ్మదీయులు, ప్రత్యేకించి పాకిస్తాన్ వారు దుఆలు చేస్తూ, సహనంనే పాటిస్తున్నారు. వారి విశ్వాసం కూడ పటిష్టముగా యున్నది. దూరం ఉన్న వారు, ఈ బాధలను గూర్చి తెలియని వారు అధిక ప్రసంగాలు చేస్తుంటారు. ఒకవేళ వారి సోదరుల పట్ల సానుభూతి చూపదలచినచో వారు కేవలం అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: ఎవరైన దూషించినచో మనము న్యాయ స్థానములో గాకా అల్లాహ్ ఆస్థానములో ఫిర్యాదు చేయవలెయును. ప్రజా సేవ మా కర్తవ్యము.

(సిరాజే మునీర్ , రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 28)

దూషణలు విని కూడ మనము సానుభూతియే చూపవలెను. మనలోని ప్రతి ఒక్కరు నేరుగా బాధాతప్త కాలమును ఎదుర్కొంటున్నా , లేకున్నా, సహనంతో దుఆను ఆశ్రయించవలెను. ఇదే విశ్వాసపు చిహ్నము.

తమతో నడుచుట ఏదో సరళమైన విషయము కాదని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించుతూ ఇలా తెల్పిరి:

"కావున నా మార్గములో నడవలేని వారు నానుండి వేరు కమ్ము. ఇకపై ఎలాంటి భయంకర విపత్తులు, ఉపద్రవములను నేను ఎదుర్కొన వలసి యుండునో నాకు ఏమి తెలియదు. ఎవరి పాదాలు సున్నితముగా ఉండునో వారు ఎలా నాతో నడవగలరు. నా వారు నా నుండి దూరం కాలేరు. అది కష్టకాలమైన, ప్రజలు ఇబ్బందులు కల్పిస్తున్నా, ఆకాశ పరీక్షలు ఎదురైనా, కాని నా వారు కాని వారు కేవలం స్నేహం అనే మాటతో మోసం చేయుచున్నారు. ఎందుకనగా వారు అతి తొందరలో నా నుండి దూరం అగుదురు. వారి దుస్థితి గతం కన్న ఘోరముగా యుండును. మనము భూకంపముల నుండి బయపడుదుమా?. మనము దేవుని మార్గములో ఎదురయ్యే పరీక్షల నుండి భయపడుదుమా?. మనము మన ప్రియమైన దేవుని ఏదేని పరిక్ష వలన అతని నుండి దూరమగుదుమా?. ఎన్నడు దూరము కాము. కాని అది కూడ కేవలం అతని దయా, కరుణల వలనే. గుర్తుంచుకోవలసినదేమనగా దూరం కావలసిన వారు దూరం కమ్ము. వారికి వీడ్కోలు పలుకుచు సాగనంపుము. కాని గుర్తుంచుకొనుము. విడిపోయిన తరువాత మరేదైనా సమయంలో తిరిగి వచ్చినచో అప్పడు వారికి ఒక విధేయునికి దైవాస్థానంలో లభించే గౌరవం, మర్యాద వారికి లభించదు. ఎందుకనగా ద్రోహం అనే ముద్ర అత్యంత నీచమైనది. "

(అన్వారుల్ ఇస్లాం , రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 23-24)

ఒక విశ్వాసి దైవభక్తి ప్రమాణము చాలా గొప్పగా యుండును. శత్రువుల తరుపున అన్నిరకాల ఇబ్బందులు ఎదుర్కొని దుష్టత్వమును ఎదురించును. వారు శత్రువుల బాధను లెక్కచేయరు. బాధ పడినను ఇతరుల తప్పలను క్షమించుటకు సిద్ధముగా యుంటారు. పీడనము సృషించరు. శాంతి ప్రతి నిధులుగా యుందురు. ఇంకా వారిట్లనిరి.

"నిష్టాపరుడైన విశ్వాసి హృదయంలో దుష్టత్వం యుండదు. విశ్వాసి దైవభీతిలో ముందడుగు వేయుచున్న కొద్ది ఇతరులను శిక్షించుటకు, వారికి బాధ కల్గించుటకు ఇష్టపడడు. దైవభీతి పెరిగిన కొలది సానుభూతి పెరుగును. శత్రువును కూడ శిక్షించుటకు, బాధించుటకు ఇష్టపడడు. ఒక ముస్లిం ఎన్నడు మోసకారి కాలేడు. నిజమైన ముస్లిం మోసకారి కాలేడు. ఇతర జాతులు ఎలా మోసకారి అగుననగా వారి హృదయము నుండి ఇతరుల పట్ల సానుభూతి కనుమరుగు అవును. అందుకే వారు ప్రతికారం తీర్చుకొనుటకు ఎల్లప్పడు ప్రయత్నిస్తుంటారు. కాని మా వ్యతిరేకులు మాతో ఎలా ప్రవర్తిస్తున్నారో మేము చూస్తున్నాము. సాధ్యమైనంత మేరకు అన్ని రకాల బాధలకు , నష్టములకు గురి చేయుచున్నారు. అయినను మేము వారి వేలాది తప్పలను క్షమించుటకు సిద్ధముగా ఉన్నాము. నాతో సంబంధము కల్గి యున్నా మీరు కూడ గుర్తుంచుకోగలరు. కులమతాల కతీతముగా మీరు ప్రతి వ్యక్తితో సానుభూతిగా వ్యవహరించుము. కుల మతాల కతీతంగా అన్ని జాతుల వారితో సత్తువర్తనతో వ్యవహరించుము."

(మల్ఫూ జాత్ సంపుటి 7, పుట 285)

ఇతర ముస్లింలు మార్గదర్శకుడు లేకుండా ఉన్నారు. అందువలనే వారిలో క్షీణత ఏర్పడుచున్నది. దైవభీతి నుండి దూరం అవుచున్నారు. కాని అహ్మదీయులమైన మనకు అల్లాహ్ తాలా ఒక మార్గదర్శకున్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రూపంలో పంపినాడు. కావున మన ప్రతి కార్యము ఇస్లాం బోధనలకు అనుగుణముగా ఉండవలెను. మన ప్రతి మాట దైవభీతిని కల్గి యుండాలి. తాత్కాలిక, నామ మాత్రపు ఉద్రేకములతో మనము ఎల్లప్పడు దూరముగా ఉండాలి. మన హృదయములో ఎంత దైవభీతి గలదో మనము పరిశీలించుకోవాలి.

మరల వారు (అ) దైవభీతి అనగానేమి?, స్వచ్ఛమైన దైవభీతికి చిహ్నాము ఏమిటి?,ఒక సత్కార్యుడు, సజ్జనుడితో ఎలా వ్యవహరించాలి అనే విషయాలను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"స్వచ్ఛమైన దైవభీతితో మూర్ఖత్వం ఏనాడు జత కట్టలేదు. స్వచ్ఛమైన దైవభీతి తనతో ఒక కాంతిని కల్గి యుంటుంది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **యా అయ్యు అల్లజీనా ఆమనూ ఇన్ తత్తకుల్లాహో యజ్ అలు లకుం ఫుర్ఖానా వయఖ్ఫిరూ అన్‌కుం సయ్యిఆతికుం వయజ్ అలు లకుం నూరున్ తమ్‌షూన బిహి.** అనగా ఓ విశ్వాసులారా!. ఒకవేళ నీవు దైవభీతి గలవాడవైనచో స్థిరముగా యుండుము. అల్లాహ్ తాలా కోసం వృద్ధి చెందు లక్షణమును అవలంభిస్తూ, స్థిరత్వంను కల్గి యున్నచో అల్లాహ్ తాలా మీలో, మీ వ్యతిరేకులలో వ్యత్యాసంను ఏర్పాటు చేయును. ఆ వ్యత్యాసము ఏమనగా మీకు ఒక తేజస్సును అనుగ్రహించును. ఆ తేజస్సు ద్వారా మీరు అన్ని మార్గాలలో నడుచుకుందురు. అనగా ఆ తేజస్సు మీ ప్రతి కార్యములో, మీ ప్రతి వాక్కులో, మీ ఆచరణలన్నింటిలో కాంతిని నింపును. మరల ఇట్లు తెలిపెను: మీ కార్యములన్నింటిలో , మీ సంభాషణలన్నింటిలో మీ శక్తి సామర్థ్యములన్నింటిలో, మీ ఆలోచనలలో, మీ మేథస్సులో కూడ వెలుగు నిండును. మీ ఆలోచన రహిత సంభాషణలలో, మీ కన్నులలో, మీ చెవులలో, మీ నాలుకలో కూడ, మీ ఉపన్యాసములలో, మీ ప్రతి కదలికలో, మీ ప్రతి నిశ్చల స్థితిలో వెలుగును ప్రసాదించ బడును. మీరు నడుచు ప్రతి మార్గములో వెలుగు నింపబడును. మొత్తానికి మీ మార్గాలు ఎన్ని ఉన్నవో, మీకు ఎన్ని శక్తులు ఉన్నవో, మీ ఆలోచన శక్తులు ఎన్ని గలవో అవన్నియు వెలుగుతో నింపబడును. అనగా మీ చేతులు, కాళ్ళు, శరీరం, మీరు కదిలించే ప్రతి అణువణువు వెలుగు పొందడానికి, వెలుగును వ్యాపించడానికే అగును. మీ ఆలోచనలు వెలుగును వ్యాపింపజేయునవిగా మారును. మొత్తనికి మీ శరీర మంతయు వెలుగుతో నిండిపోవును. "

( ఆయినా కమాలాతే ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 177-178)

ఇతరుల వలే మన మాటలో అర్థరహిత ఉత్సాహము యున్నచో ఇది దైవభీతి అనబడదు. మన కర్మలు ఇస్లాం బోధన ప్రకారం లేనిచో ఇది దైవబీతి అనబడదు. మన మాటలలో, మన ఆచరణలలో కాంతి వ్యక్తము కానిచో మన దైవభీతి గురించి చింతించవలెను. క్లిష్టమైన పరిస్థితులలో కూడ మనము మన ఇమామ్ తెల్పిన సూచనలు, ఉపదేశములను పాటించనిచో ఈ అవిధేయత వలన అల్లాహ్ తాలా నుండి మనకు లభించే కాంతి దూరమగును. కావున మనము మన స్థితిని పరిశీలించుకోవలెను. ఒకవేళ మన దైవభీతి ప్రమాణములు అల్లాహ్ తాలా కాంతి మనకు కనిపించే స్థాయికి ఎదిగినచో, నిజమైన దుఆ చేయు వ్యక్తి వలే అల్లాహ్ తాలా కోరిన విధముగా మన దుఆలు ఉన్నత స్థాయికి చేరినచో అల్లాహ్ తాలా సహాయము, సహకారము సమీపములోనే యున్నవని మనకు నమ్మకం కల్గును. అల్లాహ్ తాలాయే మన కోసం దేశమును నిర్మించును. తగిన స్థలమును మన కోసం పదును చేయును. ఇన్షా అల్లాహ్. ఈ పద్ధతిని వీడి ఏదైనా మనము సాధించదలచినచో ఏమియు సాధించలేమని గుర్తుంచుకోగలరు. మిలియన్ల్ల, బిలియన్ల డాలర్ల , పౌండ్ల వినియోగించి అనన్య వనరులు, వసతులతో ఇస్లాం పేరున ప్రభుత్వమును ఏర్పాటు చేయదలచిన వివిధ సంస్థలు గుణపాఠముగా మనముందు గలవు. ఈ ఇస్లామీయ ప్రభుత్వాలచే పీడనము, హింస, దౌర్జన్యము తప్ప మరేమి లభించలేదు. తాత్కాలికముగా పట్టు లభించినా మరల చేయి దాటి పోయినవి. ప్రపంచములో ఇస్లాంను అపనిందకు గురి చేయు వారిగా పేరుపొందినది వీరే. వీరిని ఇస్లాం సేవకులని ఎవరంటారు. నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం , వారి జమాఅత్ ద్వారనే ఇస్లాం సేవ నిర్ణయించబడినది. అల్లాహ్ తాలా పంపిన ఈ అవతారున్ని అనుసరించినప్పడే ఇది సాధ్యమగును. మనము ఏదైనా పొందుటకు ప్రాపంచిక పరంగా మన వద్ద శక్తి లేదు, వనరులు లేవు. కాని మనము దైవభీతి ఏర్పర్చుకున్నచో, తమ హృదయములలో అల్లాహ్ భయము కల్గించుకొన్నచో, తమ దుఆలనుపతాక స్థాయికి చేర్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖురాన్ బోధనల ఆధారముగా తెల్పిన విధముగా పెద్ద పెద్ద శక్తులు కూడ ఎదుర్కొనలేని కాంతులు, శక్తులు మనకు లభిస్తాయి. " ఇన్న అక్రమ కుం ఇందల్లాహి అత్కాకుం" అనగా మీలో అత్యంత దైవభీతి గల వారే అత్యంత గౌరవనీయులని అల్లాహ్ తాలా తెల్పిన విషయము నిజము కాదా?. ఒకవైపు అతడు నిష్టాపరున్ని గౌరవనీయుడని చెప్పి ప్రాపంచికుల ముందు అతన్ని అవమానించునా?. అలా చేయడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా తెల్పిన విధముగా ప్రాపంచికుల వ్యతిరేకతలను సందేశహరులు, వారి జమాఅత్‌లకు ఎదుర్కొన వలసి వచ్చును. కాని అన్ని సందర్భాలలో శత్రువు విఫలం, అసఫలం కాలేదా?. జమాఅత్ ప్రగతిలో అడ్డంకులు సృష్టించుటకు నిలిచిన లేదా జమాఅత్ అభివృద్ధిలో ఆటంకములు ఏర్పాటు చేసిన సందర్భాలన్నింటిలోను జమాఅత్ మరింత వృద్ధి చెందలేదా?. వ్యతిరేకులు అంతర్గత, బాహ్యాంతర కుట్రలు కూడ పన్నిరి. కాని జమాఅత్ ప్రగతి పథంలో పయనించుచు నేడు ప్రపంచములోని 209 దేశాలలో స్థిరపడింది. ఒకచోట అణగతొక్కినచో ఇతర పది చోట్ల పూర్వము కన్న అధికముగా జమాఅత్ వృద్ధి చెందు అవకాశములను అల్లాహ్ తాలా అనుగ్రహించుచున్నాడు. దైవభీతిలో ముందున్న ఒక సాధారణ వ్యక్తికి గౌరవము కల్పించనిదే నేను విడిచి పెట్టనని అల్లాహ్ తెల్పుచున్నాడు. అల్లాహ్ తాలా స్వయముగా పంపిన వ్యక్తిని, గత వంద సంవత్సరముల నుండి మనము అతనితో అల్లాహ్ తాలా సహాయ సహకారములను చూస్తున్నాము. నేడు అల్లాహ్ తాలా అతని జమాఅత్‌ను మిగిలిన వాగ్దానములను పూర్తి చేయకుండానే వీడునా?. ఇది ఎన్నటికి జరుగదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు ఇదంతయు స్థిరత్వము, నిలకడతో లభించును. మనము స్థిరముగా అల్లాహ్ తాలా ఆస్థానమును పట్టుకొన్నచో శత్రువు బూడిద గాలిలో ఎగరటంను చూడవచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

"మీ జీవితము, మీ మరణము, మీ ప్రతి కదలిక, మీ మృదుత్వము, కోపము అనగా సత్తువర్తన కూడ కోపము కూడ కేవలం అల్లాహ్ తాలా కోసమే అయినచో, స్వంత ఉద్దేశముల కోసం ఒకరిపై కోపము కానిచో లేదా ఏదేని ప్రాపంచిక ఉద్దేశమును చూసి ఉద్రేకము చెందనిచో అల్లాహ్ తాలాప్రీతిని పొందుటకు అయినచో ఇట్లనిరి: ప్రతి కష్టము, ఆపదలో మీరు అల్లాహ్ తాలాను పరీక్షించినచో, అతనితో సంబంధమును తెంచుకొనక ముందడుగు వేసినచో మీరు దేవుని ఒక ప్రత్యేక జాతిగా మారుతారని నేను నిజముగా చెప్పచున్నాను. నేను మానవున్ని అయినట్లే మీరు మానవులే. నాకు దేవుడైన వాడు మీకు దేవుడు. కావున తమ పవిత్ర శక్తులను వృధా చేయకుము. మీరు పూర్తిగా అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లినచో మీరు అల్లాహ్ గొప్ప జాతిగా మారుదురని అల్లాహ్ అభీష్టము మేరకే నేను చెప్పచున్నాను. దేవుని వైభవమును తమ హృదయములో కల్పించుకొనుము. అతని ఏకత్వమును కేవలం నోటి ద్వారనే కాక ఆచరణాత్మకంగా అంగీకరించుము. తద్వారా అల్లాహ్ తాలా కూడ తన కరుణ, ఉపకారమును మీపై వ్యక్తపరచును. "

(అల్ వసియ్యత్ రూహాని ఖజయిాన్ సంపుటి 20 పుట 308)

కావున మనలోని ప్రతి ఒక్కరు తమ పరిస్థితులలో మార్పులు చేసుకోవలసిన అవసరమున్నది. లోపాలు కలిగిన వారు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. తమను కొంత మేర మెరుగ్గా భావించేవారు కూడ

సత్కార్యములలో ముందడుగు వేయుటకు మరిన్ని మార్గములను అన్వేషించగలరు. ఎవరు మెరుగైనవారో, ఎంత వరకు మనకు మన ఉద్ధేశములను పొందినామో అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఒకే చోట ఆగిపోయినట్లుగా అల్లాహ్ తాలా మనలను చూడాలనుకోవడం లేదు. నేనిక మెరుగు పడినాను, పుణ్యములలో ముందడుగు వేసినాను లేదా పుణ్యములను పొందినాననే ఆలోచన ఎవరికి రాకూడదు. మనము మన ప్రమాణాలను మెరుగు పర్చుటకు శ్రద్ధ చూపవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి. "నేను నా జమాఅత్‌కు తెలుపవలెనని నన్నుద్ధేశించి అల్లాహ్ తాలా ఇట్లనెను. ప్రాపంచిక కలుషితము లేని విధముగా విశ్వాసము ప్రకటించిన వారి విశ్వాసములో దాంబికము లేదా అధైర్యము ఉండదు. ఆ విశ్వాసము విధేయత దశను పొందకుండా ఉండదు. ఇటువంటి వారు అల్లాహ్ తాలా ప్రియులు. వీరి అడుగులే సత్యముపై గలవని అల్లాహ్‌తాలా ప్రకటించెను."

(అల్ వసియ్యత్ రూహాని ఖజయిన్ సంపుటి 20 పుట 309)

ఈ సత్యమును అనుసరించవలసిన అవసరము ఉన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాముతో సంబంధించిన, అల్లాహ్ తాలా వారి కొరకు నిర్ణయించిన విజయముల దృశ్యములను మనము చూడగలము. ఈ కష్టకాలము నిశ్చయముగా ముగియును. కాని ఇందులో వేగము ఏర్పడుటకు మనము మన దైవభీతి ప్రమాణములు పెంచుకోవలసిన అవసరము గలదు. ప్రపంచములో ఇస్లాం ఖ్యాతి చెందుటకు, ప్రపంచములో ఇస్లాం వ్యాపించుటకు, సర్వ మతాలపై విజయము పొందుటకు ఈ కాలములో అల్లాహ్ తాలా ఆదేశముతో జమాఅత్‌ను స్థాపించెను. ఈ జమాఅత్ పెరుగును, వ్యాపించును, ప్రగతి చెందును, ఏ ప్రాపంచిక శక్తి దీనినిఅంతమొందించలేదని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా వాగ్దానము చేసెను.

వారిట్లనిరి. "అల్లాహ్ తాలా మిమ్ములను వృధా చేయునని మీరు భావించకుము. మీరు దేవుని హస్తముచే భూమిలో నాటబడిన ఒక బీజము. ఇది వ్యాపించును, పెరుగును, నలు వైపుల దీని శాఖలు వ్యాపించును. ఇదొక మహా వృక్షమగునని అల్లాహ్ తాలా తెలిపెను."

(అల్ వసియ్యత్ రూహాని ఖజయిన్ సంపుటి 20 పుట 309)

వ్యాపించు ఈ వృక్షపు శాఖలగుటకు మనలోని ప్రతి ఒక్కరికి అల్లాహ్ తాలా అనుగ్రహించు గాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన జమాఅత్ పట్ల ఆశించిన విధముగా సిద్ధమగుదుము గాకా!. దైవభీతిలో ప్రగతి చెందు వారమగుదుము గాకా!.(ఆమీన్)

జుమా నమాజ్ తరువాత నేను జనాజ నమాజ్‌ను కూడ చదువించెదను. ఈ పరోక్ష జనాజ నమాజ్ గౌ॥ మలిక్ ఖాలిద్ జావేద్ తండ్రి మలిక్ అయ్యూబ్ అహ్మద్ దవాల్మియా జిల్లా చెక్వాల్ గారిది. మలిక్ ఖాలిద్ జావేద్ గారు 69 సంవత్సరాల వయస్సులో తేది డిసంబర్ 12, 2016 నాడు దారుజ్జికర్ దవాల్మియా జిల్లా, చక్వాల్‌లో హృదయ స్పందన ఆగిపోవడంతో పరమ పదించెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. నివేధిక ప్రకారం డిసంబర్ 12, 2016 తేదిన రబిఉల్ అవ్వల్ 12న వ్యతిరేకులు దవాల్మియా జిల్లా, చక్వాల్‌లో భారీ ర్యాలిని నిర్వహించిరి. వారు తాము ముందే నిర్ధేశించుకున్న ప్రణాళిక ప్రకారం ర్యాలిని దారి మళ్లించి అహ్మదియ్య మస్జిద్ దారుజ్జికర్‌పై దాడి చేసిరి. మస్జిద్ ముందుకు వచ్చి రెచ్చగొట్టు విధముగా నినాధాలు చేస్తూ, రాళ్ళు విసరడం ప్రారంభించిరి. అంతేగాకా మస్జిద్ గేట్‌ను కూడ కూలగొట్టిరి. మరోవైపు మనవారు కూడ ఉన్నారు. అందులో ఖాలిద్ గారు కూడ ఉన్నారు. కీ॥శే॥ల వారికి గతంలో ఏనాడు హృదయ సంబంధిత వ్యాదులు ఉండేవి కాదని, వారు ఏనాడు హృదయమునకు సంబంధించిన మందులు వాడేవారు కాదని కూడ వారి కుటుంబీకులు తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా వ్యతిరేకులు చేయుచున్న దూషణలను నేను భరించలేనని మరణమునకు ముందుగా పదే పదే ఆవేదన చెందినట్లుగా తెలియడం జరిగినది. ఆ ఆవేదనతోనే అతడు మూర్ఛ పోయెను. బయట వేల సంఖ్యలో గల వ్యతిరేకుల సమూహం, క్లిష్ట పరిస్థితుల వలన వారికి వైద్యసేవలు అందలేక పోయాయి. అందువలన ఖాలిద్ జావేద్ గారు పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి వంశములో అహ్మదియ్య జమాఅత్ వారి నాయనమ్మ గౌ॥ మాను భీ గారి వలన వ్యాపించినది. గౌ॥ మాను భీ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక అనుచరుడు హజ్రత్ మౌల్వీ కరం దీన్ గారి సోదరి కుమార్తె. వారే దవాల్మియా జమాఅత్ స్థాపకులలో ఒకరు.

పాకిస్తాన్‌లో నిబంధనలు గలవు. నివేధిక సమర్పించు వారు, అనుచరుడిని మిత్రునిగా వ్రాయడం జరిగినది. మస్జిద్‌ను దారుజ్జికర్ అని పిలువడం జరుగుతుంది. కాని ఈ నివేదికను టైప్ చేసినాకు ఇచ్చే వారు వీటిని సవరించి ఇస్లామీ నామములతో ఇచ్చినచో భాగుండును.

కీ॥శే॥ జన్మతా అహ్మదీయులే, ఎన్నో ఉన్నత సుగుణాలు కల్గినవారు. వినయ, విధేయతలతో పాటు, ఖిలాఫత్ పట్ల కూడ ఎంతో అత్యంత అభిమానం వారికి ఉండేది. క్రమం తప్పకుండా 5 పర్యాయములు నమాజ్ సల్పడమే గాకుండా నమాజ్ తహజ్జుద్ సల్పుచూ, గొంతెత్తి పవిత్ర ఖుర్ఆన్ పారయణం చేసేవారు. 20 సంవత్సరముల వరకు వీరు షార్జాలో కూడ ఉండిరి. వ్యాపారం నిమిత్తం గత 20 సంవత్సరాలుగా దవాల్మియాలో ఉండసాగిరి. గత కొన్ని సంవత్సరాలుగా వారు అధిక సమయంను మస్జిద్‌లోనే గడుపేవారు.ఈ కాలంలో వారు మస్జిద్ నిర్వాహణ బాధ్యతలు, సెక్యూరిటితో పాటు ఇతర జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించే వారు. పవిత్ర ఖుర్ఆన్‌తో ఒక ప్రత్యేకమైన అనుబంధము గలదు. తమ కుమారుడు సుబుహాన్ అయ్యూబ్ గారిని కూడ హాఫిజే ఖుర్ఆన్ చేసిరి. కీ॥ శే॥ వారు ప్రస్థుతం సెక్రటరి తాలిముల్ ఖుర్ఆన్‌గా జమాత్‌కు సేవలందించు చుండిరి. ఇవియే గాకా అనేక శాఖలలో వారు సేవలందించ సాగిరి. వారి కుటుంబ సభ్యులలో వారి శ్రీమతి ఉజ్‌రా భేగం, ఇద్దరు కుమారులు, వారిలో ఒకరు సల్మాన్ ఖాలిద్ యూకేలో ఉంటున్నారు. మరొకరు హాఫిజ్ సుబ్‌హాన్ అయ్యూబ్ గారు మరియు ఇద్దరు కుమార్తెలు, నిదా మరియం, హిరా మరియం గార్లను తమ జ్ఞాపకం వీడిరి. అల్లాహ్ తాలా కీ॥ శే॥ వారికి ఉన్నత స్థాయిని కల్గించు గాకా, వారి సంతానానికి సత్కార్యములు కొనసాగించు భాగ్యమును కల్గించు గాకా!. (ఆమీన్)


Fazal Homeo Clinic

Dr.K.Mahboob Saheb

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI



హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

(అల్‌హాఖ్ఖహ్:45-47) అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము.

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

"అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com

Mobile:98663 58609,75693 58609

Postal Address: Muhammad Javed Ahmad

H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital

BARKATPURA, KACHIGUDA, 500 027

HYDERABAD, TELANGANA.

వాటి అనువాధమును కూడ చదివి వినిపించిరి.

ఆ తరువాత హుజూర్ గారి ప్రతి నిధి కార్యకర్తలనుద్దేశించి ఈ విధముగా ప్రసంగించిరి:

మన ఈ వార్షిక జల్సా దైవాదేశంతో నిర్వహిస్తున్నటు వంటి జల్సా. ఈ జల్సాను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈవిధముగా తెల్పిరి, అల్లాహ్ తాలా ఈ జల్సా కోసం అనేక జాతులను తయారు చేయును. అతి త్వరలో ఆయా జాతులు వచ్చి అహ్మదియ్యత్‌లో చేరును. వచ్చే అతిథులందరు కేవలం జల్సాలో పాల్గొనటకు మాత్రమే వస్తున్నారు. అందుకే వారి విశ్రాంతికి తగిన ఏర్పాట్లన్నియు చేయవలసిన బాధ్యత మనపై యున్నది. మనము ఈ జల్సాను నిర్వహించడం కోసమే ఇక్కడ ఏకమైనాము. అల్లాహ్ తాలా మనకు మన బాధ్యతను నెరవేర్చు భాగ్యమును కల్పించాలని ప్రతి ఒక్కరు దుఆ చేయాలి. వారు మరల ఇట్లు ప్రసంగించిరి. జల్సా నిర్వాహణలో ప్రధాన పాత్ర పోషించునవి మూడు విభాలు, ఒకటి ఆతిథ్య విభాగము, రెండవది నమాజు మరియు దర్సులు, ఉపన్యాసముల విభాగం, మూడవది సేవా కార్యక్రమాల విభాగం.

మరల వారు సేవకులతో జల్సాలో అందించే సేవలను గూర్చి మరియు వాటికి చెందిన వివిధ అంశాల గూర్చి ఈ విధముగా తెల్పిరి:

ప్రతి సేవకుడు తనకు అప్పగించిన బాధ్యతను సక్రముగా నిర్వహించుటకు నిర్దేశిత ప్రదేశములోనే ఉండాలి. బద్ధకమును చూపించే వారికి వారి బాధ్యత ప్రాముఖ్యతను గూర్చి ప్రేమగా నచ్చజెప్పాలి. సేవకులందరు వారికి కల్పించిన మౌళిక సదుపాయాలతో ప్రయోజనం పొందుతూ అతిథులకు సకల సౌకర్యాలను కల్పించాలి. విడిది ప్రాంతాలలో, గదులలో, మరుగుదొడ్లను ఎల్లప్పుడు పరిశుభ్రముగా ఉంచుటకు ప్రయత్నించాలి. అందుకు కోసం ఆయా ప్రాంతాలపై దృష్టిని కేంద్రికరించాలి. సెక్యూరిటిని గూర్చి తెల్పుచూ హుజూర్ అన్వర్ గారు సెక్యూరిటి విషయంలో చాలా అప్రమత్తముగా ఉండాలని పదే పదే సూచించున్నారు. కావున ఈ శాఖను చాలా ప్రాధాన్యత గల శాఖగా కూడ చెప్పకోవచ్చును. ఈ శాఖ వారు పూర్తి బాధ్యతతో, అప్రమత్తముగా ఉంటూ, నలువైపుల దృష్టిని కేంద్రికరిస్తూ ఒక విశ్వాసి వలే తమ దూర దృష్టితో తమ తమ బాధ్యతలను నిర్వహించాలి. సేవకులందరు ఎంతో ఉత్సాహంగా తమ తమ పనులను కొనసాగించవలెను. ఏ అతిథికి కూడ ఎలాంటి సమస్య ఎదురవ కూడదు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉప అధికారులు, సేవకులు అందరు వారి వారి నిర్దేషిత ప్రాంతాలలో అతిథులకు అందుబాటులో ఉండాలి. ఇది జాతీయ్య వార్షిక సభయే అయినను ఈ జల్సాలో పాల్గొనుటకు వివిధ ధర్మాలకు చెందిన ప్రముఖులు అనేక సంఖ్యలో ఇచటకు వచ్చెదరు. కావున వారిని సగర్వముగా చూసుకోవడం, వారికి మార్గ దర్శనం చేయడం కూడ బాధ్యతతో కూడిన పనియే. హుజూర్ అన్వర్ గారి దుఆలు, వారి మార్గదర్శనం మన వెన్నంటూ ఉంటాయి. వారి నుండి మనకు అన్ని శాఖలకు చెందిన మార్గదర్శకాలు , సూచనలు అందుచున్నాయి. కావున ఈ సంధర్భముగా మనకు సేవ చేయు భాగ్యము లభిస్తున్నందున మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. ఈ జల్సా దినములను ఎంతో భక్తి శ్రద్ధలతో గడుపుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలను విచ్చేయు అతిథుల హక్కులో, మన హక్కులో పూర్తి గావలని కూడ ప్రతి ఒక్కరు దుఆ చేయాలి. చివరిలో హుజూర్ అన్వర్ గారు జల్సా కోసం పంపిన సూచనలను నేను మీ ముందు చదువి వినిపిస్తాను. ఈ సూచనలను హుజూరు అన్వర్ గారు 2016 నాటి యు.కే జల్సా సంధర్భముగా అచటి సేవకులకు సూచించిరి.

హుజూర్ అన్వర్ గారు ఇట్లు తెల్పిరి:

“మనము చేయు ప్రతి పని అల్లాహ్ తాలా ప్రీతిని ఆశించునదై, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకై యుండాలి. అందువలనే మనము మన లక్ష్యమును సాధించుట కొరకు, దైవానుగ్రహంను పొందుట కొరకు, సేవలు చేయడంతో పాటు మన సుగుణాలను కూడ ప్రదర్శించ వలెను. ఎల్లప్పడు చిరునవ్వును చిందిస్తూ సేవలు అందించవలెను. మానవ సేవలు కావున, ఏర్పాట్లలలో కొన్ని లోపాలు ఉండవచ్చును. ఎల్లప్పడు ఏర్పట్లన్ని ఉత్తమముగా చేయుటకే ప్రయత్నించడం జరుగుతుంది. కాని మనము ఏవిధముగా ఉత్తమమైన సేవలు అందించుటకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నించినట్లుగా, మన ఉత్తమ లక్షణాల ప్రామాణికమును కూడ పెంచుకొనుటకు ప్రయత్నించాలి.

సాధారణముగా సేవకులందరు అల్లాహ్ తాలా అనుగ్రహముతో ఎంతో శ్రేష్టమైన సేవలను అందిస్తూనే ఉంటారు. అతిథులు కూడ వారి సేవలకు ప్రభావితులు అవుతుంటారు. కాని కొన్ని సమయాలలో ఒకరిద్దరి తప్పుల వలన పూర్తి టీంకు చెడు పేరు వచ్చును. అందుకే ప్రతి అధికారి, ఉప అధికారి, సహాయకులు, సేవకులు , నిర్వాహకులు అందరు ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉన్నది. లేదా నిర్వాహణ వ్యవస్థకే తలవంపులు తెచ్చిపెట్టు ఏ పొరపాటు జరుగుకుండా అది కొన్ని క్షణాలకే పరిమితమైన కూడ తగిన జాగ్రతలు ముందు నుండే తీసుకోవాలి. చిరునవ్వు చిందిస్తూ, ఉత్సాహ భరితముగా, సేవలంది చాలనే విషయమును సేవలకులు ఎల్లప్పడు గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా మీ అందరికి సేవలందించు భాగ్యము కల్పించు గాకా!.

సెక్యూరిటి విషయంను గూర్చి తెల్పుచూ హుజూర్ గారు మరల ఇట్లనిరి: తమ తమ శాఖలలో సేవలందించు వారందరు చుట్టు ప్రక్కల వాతరవరణంను ఎప్పడూ గమనిస్తునే ఉండాలి. ఏదేని చిన్న విషయమైనను దానిని కూడ వదిలి వేయకూడదు. చిన్న చిన్న విషయములే పెద్ద నష్టమును కల్గించును. ప్రపంచములో మానవజాతి తలదించుకునే విధముగా ప్రవర్తించేవారు, ఇస్లాం పేరుపై మానవ జాతిని హింసించే వారు, మానవ ప్రాణాలను గాలిలో కల్పేవారు చిన్న చిన్న అవకాశాల కోసమే ఎదురు చూస్తుంటారు. అవకాశం దొరికిన ప్రతి చోట నష్టమును కల్గించుటకు ప్రయత్నిస్తుంటారు.

ఎల్లప్పడు ఈ విషయమును గుర్తు చేయవలసి ఉంటుంది. ఎందుకనగా సేవకులలో అనేకులకు నమాజ్ సమయాలలో సామూహికముగా నమాజ్ చేసే అవకాశం లభించదు. అందుకే ఆయా శాఖలకు చెందిన అధికారులు సమయం దొరకిన ప్రతి సారి సామూహికముగా నమాజ్‌లు సల్పే ఏర్పాట్లు చేయాలి. ఎందుకనగా మన పనులు దుఆలు లేకుండా సజావుగా జరుగవు. అందుకే ఈ విషయం వైపు మనలోని ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపవలెను. మన సాఫల్యమునకు, మన అభివృద్ధికి అల్లాహ్ తాలా అనుగ్రహము మనకు తోడుగా ఉండడవే మన సాఫల్యమునకు, మన అభివృద్ధికి కారణం. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు అతని ఆస్థానములో మ్రోకరిల్లుట కూడ ప్రతి ఒక్కరికి అని వార్యమగును.

(అల్ ఫజల్ ఆగస్టు 26, 2016. పుట 10)




EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadrqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 26, JAN 2017 Issue No. 4

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

జల్సా రోజులలో మన ప్రతి కార్యము దుఆలతోనే సాఫల్యమగును. అందువలనే విధులు నిర్వహించువారు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపవలెను. జల్సాలో విధులు నిర్వహించడం ఆరాధనలో భాగమేనని ప్రతి సేవకుడు గుర్తుంచుకోవాలి. విధులు నిర్వహిస్తున్న సమయంలో మస్జిద్‌లో నమాజ్ చేసుకొను అవకాశం లేకున్నచో ఆ తరువాత ప్రతి శాఖ వారు వేరు వేరుగా తప్పనిసరిగా సామూహికముగా నమాజ్‌లు చేసుకోవాలి.

**జల్సా సాలాన కెనడా సందర్భమున సేవకులను ఉద్దేశించి హుజూర్ గారు ప్రసంగించిరి. 6/10/2016.**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా ప్రసంగించిరి. : అదే విధముగా భోజనం చేయు సమయంలో అనేక మంది పలు రకాల అభిరుచులు, అలవాట్లను కల్గి యుందురు. కొందరు భోజనం చేయు సమయంలో నాటకాలు కూడ చేస్తుంటారు. ఆ సమయంలో అచట సేవ చేయు కార్యకర్తలు వారి నాటకాలను సహనంతో భరించండి. తల్లి తన బిడ్డకు భోజనం తినిపిస్తున్నప్పడు ఎంత సంయమనం పాటిస్తుందో ఆ విధమగా సంయమనమును పాటిస్తూ, వారితో చెడుగా ప్రవర్తించరాదు.

అదే విధముగా పరిశుభ్రతకు చెందిన శాఖ కూడ గలదు. పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనది. జల్సాలో సేవ చేయువారు కూడ పరిశుభ్రతను పాటించవలెను. ఇందుకు ప్రత్యేకముగా ఆరోగ్యము -పారిశుధ్యం అనే ఒక శాఖను కేటాయించడమైనది. ఏ పనిని కూడ తక్కువగా అంచన వేయరాదు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిర్వర్తించవలెను. ప్రతి కార్యమును చిరునవ్వుతో చేసేందుకు ప్రయత్నించవలెను.

ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సెక్యూరిటి కేవలం రక్షణ విభాగంలో గల విధులు నిర్వహిస్తున్న వారే కాకుండా ప్రతి సేవకుడు తమ తమ పరిధిలో తామ ప్రాంతానికి కుడి ఎడమల వైపు ప్రత్యేక దృష్టిని కేంద్రికరిస్తూ ఎల్లప్పడు అప్రమత్తముగా ఉండాలి.

జల్సా జరుగుచున్న రోజులలో ప్రతి కార్యము దుఆల ఫలితముగా సాఫల్యము పొందుననే విషయమును ముఖ్యముగా గుర్తుంచుకోవాలి. అందుచేత విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. జల్సాలో విధులు నిర్వహించడం కూడ ఆరాధనలలోని ఒక భాగమేనని గుర్తుంచుకోవాలి.

నమాజ్ చేయు ఆజ్ఞా ఉన్న ప్రతి చోట సామూహికముగా నమాజ్ చేయు ఆజ్ఞాయే గలదు. కావున ప్రతి ఒక్కరు సామూహికముగా నమాజ్ నల్పట తప్పనిసరి. జల్సా విధి నిర్వాహాణ సమయంలో మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ నల్పే అవకాశం లేకున్నచో ఆ తరువాత ప్రతి శాఖ వారు వేరు వేరుగా సామూహిక నమాజ్‌లు నల్పవలెను. అధికారులు కూడ సామూహికముగా నమాజ్ సల్పే విధముగా తగు చర్యలు తీసుకోవాలి.

అల్లాహ్ తాలా ఈ జల్సాను అన్ని విధాలుగా శుభప్రధము చేయుగాకా!. అల్లాహ్ తాలా మీ అందరికి ఉత్తమ సేవ చేయు భాగ్యము కల్గించు గాకా!. తదుపరి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆ చేయించినారు.

దుఆ తరువాత అజాన్ అయినది. నమాజ్‌కు ఇంకా సమయం ఉన్నందున హుజూర్ అనేక శాఖల ప్రతి నిధులతో వారి పరిధిలో ఉన్న పనులను స్థితిగతులను సమీక్షించిరి. ఆతిథ్య శాఖకు చెందిన అధికారితో అతిథులకు ఎక్కడెక్కడా నివాసపు ఏర్పాట్లు చేసినారని వారిని అడిగి తెలుసుకొనిరి. మదర్సతుల్ హాఫిజ్, ఆయిషా అకాడమి, గెస్ట్ హౌజ్, జామియా హాస్టల్ పీస్ విలేజిలో నివాసం ఉండువారు అతిథిల కోసం స్వచ్ఛంధముగా తమ గృహాలను ఇచ్చినట్లు కూడ తెల్పిరి. ప్రస్తుతం అమెరికా నుండి సుమారు 1500 వందల మంది అతిథులు వచ్చినారని కూడ హుజూర్‌కు తెలుపడం జరిగినది. అందుకు హుజూర్ గారు వచ్చిన అతిథులు వెను వెంటనే రిజిష్ట్రేషన్ చేయించుకున్నారా? లేదా? అని కూడ అడిగి తెలుసుకొనిరి. సమాధానముగా ఆ అధికారి అమెరికా, మరియు ఇతర దేశాల నుండి వచ్చిన వారికి జమాఅత్ కార్డులు ఉపయోగ పడుతాయని తెల్పెను.

ఆతిథ్య విభాగానికే చెందిన మరొక శాఖ భోజన సదుపాయాలు కల్పించడం వారిది. ఆ శాఖకు చెందిన ప్రతినిధిని హుజూర్ గారు వివరాలు అడిగి తెలుసుకోగా, బస చేసిన ప్రతి చోట భోజన సాదుపాయాలు కల్పించడం జరిగినదని ఆ శాఖకు చెందిన ప్రతి నిది సమాధానం ఇచ్చిరి.

ఆ తరువాత హుజూర్ గారు స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణములను సమీక్షిస్తూ, అందుకు తగిన ఏర్పాట్లను, మరియు మరుగుదోడ్ల పరిశుభ్రతను గూర్చి ప్రశ్నించగా, స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణము, హాలు, ఇరువైపుల సుమారు 80,80 మరుగుదోడ్లను కూడ ఏర్పాటు చేయడమైనదని ఆయా శాఖకు చెందని అధికారి సమాధానం ఇచ్చెను. పరిశుభ్రత శాఖకు చెందిన టీములు నిరంతరం పని చేయుచున్నాయని, హుజూర్ గారికి తెల్పిరి. హుజూర్ గారు పరిశుభ్రత వైపు ప్రత్యేక శ్రద్ధను చూపించాలని కూడ వారికి మరల సూచించిరి. తరువాత జామియా అహ్మాదియ్యకు చెందిన విద్యార్థులను వరుస క్రమములో నిలబడాలని హుజూర్ గారు కోరగా, అందరు వరుస క్రమములో నిలబడిరి. వారితో మీకు వరుసగా రెండు మూడు రోజులు మేల్కొనే అలవాటు ఉన్నాదా? అని ప్రశ్నిస్తూ మీకు ఆ అలవాటు ఉండవలెనని, అందుకు రాంత్రిభవళ్ళు మేల్కొని పనులు చేసినచో అనుభవం కూడ వచ్చునని మరల హుజూర్ గారు స్వయముగా సూచించిరి.

హుజూర్ గారు జామియా విద్యార్థులను వారి తరగతుల ప్రకారం పిలుస్తు వారు జల్సా సమయంలో చేయు డ్యూటీలను గూర్చి ప్రశ్నించిరి.

అందుకు నాలుగురు, ఐదుగురు విద్యార్థులు తమ డ్యూటిలు జల్సా సాలాన కార్యలయంలో ఉన్నవని సమాధానం ఇచ్చిరి. అందుకు హుజూర్ గారు ఎక్కవ సంఖ్యలో విద్యార్థులను కార్యాలయ విధులలో నియమించారు. జామియా విద్యార్థులను పని ఎక్కువగా ఉన్న చోట నియమించాలని సూచించిరి. అందుకు జల్సా నిర్వాహాణ అధికారి, వివిధ ప్రాంతాలలో వారిని అవసరాని కనుగుణముగా తరలించాలనే ఉద్దేశంతో మరియు మరి కొందంరిని లంగర్ ఖానాలో నియమించనున్నట్లు సమాధానం ఇచ్చిరి. ఆతరువాత హుజూర్ గారు రాత్రి 8 గంటల ప్రాంతములో నమాజ్ మఘ్రిబ్ వ ఇషా లను చదువించి విడిది గృహమునకు వెళ్ళిరి. ☆☆☆

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz